


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

బుధవారం, 02 జూలై 2025

పేజీలు 16


# ధర్మ'వరం' గరం గరం



ధర్మవరం అంటేనే రాజకీయంగా తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అటువంటి ధర్మవరం కూటమిలోని మూడు పార్టీల అంతర్గత విభేదాలు వైసీపీని మరింత బలోపేతం చేస్తున్నాయి. ప్రధానంగా తెలుగుదేశం కిందిస్థాయి నాయకులు పడుతున్న కష్ట నష్టాలు వర్ణనాతీతం. అధినాయకులు తీసుకుంటున్న కొన్ని స్వార్థపూరితమైన నిర్ణయాల వల్ల నిస్వార్థ శ్రేణులకు అన్యాయం జరుగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పైకి నమ్మకంగా నటిస్తూనే లోలోపల మాత్రం ఒకరికొకరు తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానికి గోతులు తవ్వు కుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి.

## విజయవాడ వేదికగా చేతులు కలిపినా..

### ఒకరిపై ఒకరు విమర్శలతో ఏడాది పూర్తి

- మూడు పార్టీల నేతల్లోనూ కొరబడిన సమన్వయ లోపం
- కష్టపడిన క్యాడర్ కు చిన్నపాటి ఫలాలు కూడా దక్కని వైనం
- అంతర్గత కత్తులతో బలం పుంజుకుంటున్న వైసీపీ

### కూటమి నాయకుల మధ్య విమర్శలతోనే ఏడాది పూర్తి...

కూటమి ప్రభుత్వంలోని టిడిపి బిజెపి జనసేన పార్టీల మధ్య విమర్శలతో ఏడాది పూర్తి కావడం పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది. మీది తప్పంటే కాదు కాదు మీరే పొరపడుతున్నారు. మా పార్టీ బలహీనంగా ఉంది అందుకు బలం పెంచుకోవడానికి ఎంతకైనా ముందుకెళ్తామంటూ ఒక పార్టీ బాహాటంగా వ్యక్తం చేస్తుండగా మరో పార్టీ ఎన్నికలలో మిమ్ములను (కూటమి అభ్యర్థి) ఓడించడానికి కంకణము కట్టుకొని పనిచేయడమే కాకుండా తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టిన వారిని పార్టీలోకి ఎలా చేర్చుకుంటారంటూ నేరుగా విమర్శనాస్త్రాలు కురిపిస్తున్నారు. వీరి విమర్శనాస్త్రాలతోనే ఏడాది పూర్తి కావడం ఏ ఒక్కరికి కూడా చిన్న చిన్న పనులు కూడా జరగకపోవడంతో నిట్టూర్పు తప్ప ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రధానంగా టిడిపి క్యాడర్లో ఏర్పడింది.

ధర్మవరం, మేజర్ న్యూస్

2024 ఎన్నికల ముందు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు ఎందరో ఉన్నారు. వీరంతా తమ సొంత పనులను సైతం పక్కన పెట్టేసి ఆర్థికంగా నష్టపోయిన సరే మా కూటమి అభ్యర్థి గెలవాలని రాత్రింబవళ్లు కష్టపడి గెలిపించారు. అటువంటి కార్యకర్తలకు అండగా నిలవాల్సిన కూటమి నియోజకవర్గ ముఖ్య నాయకుల మధ్య సమన్వయం కొరబడడంతో ప్రస్తుతం అధి"కారం ఆగమ్య గోచరంగా తయారవుతోంది.

3 లో

# గుమ్మనూరు జయరామ్.. మీ పాలనకు సలామ్



### కూటమి ఏడాది పాలనలో గుంతకల్లులో అభివృద్ధి ఘనం

- ఎందులోనైనా తగ్గుతాం కానీ అభివృద్ధిలో తగ్గేదేలే అంటున్న గుమ్మనూరు కుటుంబం
- నియోజకవర్గంలోనే పట్టణాలు, గ్రామాలలో అభివృద్ధితో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం
- సమస్యలతో గడపతొక్కిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఎమ్మెల్యే హామీల వర్షం

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై "సూర్య" ప్రత్యేక కథనం



కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి ఏడాది ముగిసింది. అప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ దూసుకు పోతుంది. అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం కూడా అభివృద్ధిలో ముందంజలో ఉందని చెప్పవచ్చు. నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి పనులకు నాంది పలికాడు.

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్

02





# 50 టన్నుల చక్కెర పంపిస్తామని వ్యాపారికి టోకరా..

- నిండా ముంచిన హర్యానా వ్యాపారం
- రూ.2. కోట్లు స్వాహా
- చక్కెర వ్యాపారి తీవ్ర ఆవేదన.
- వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు
- కేసు నమోదు విచారణ

02


నేటి దినపత్రిక సూర్య కు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా రాస్తూ.. పజ్రా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 19వ సంవత్సరంలోకి అడుగెడుతున్న నేటి దినపతిక్ర సూర్యకు మరియు పత్రిక యాజమాన్యానికి, పాతిక్రేయులకు, పాఠకులకు, నియోజకవర్గ పజ్రలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



యు.హిదయతుల్లా
గ్రేడ్ వన్ పంచాయితీ కార్యదర్శి
రుద్రం పేట గ్రామ పంచాయితీ
అనంతపురము మండలం.



నేటి దినపత్రిక సూర్య కు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా రాస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ దినదినాభివృద్ధి చెందుతున్న నేటి దినపత్రిక సూర్యకు మరియు ప్రతిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు, నియోజకవర్గ ప్రజలకు

వార్షికోత్సవ శుభాకాంక్షలు



అంజియాదవ్ (బండ)
రాచానుపల్లి గ్రామ సర్పంచ్
అనంతపురము రూరల్ (మం॥)



## ఘనంగా డాక్టర్స్ డే.. వైద్య రంగం పవిత్ర మైనది

### డియంఎచ్ఓ డా.ఈ.బి.దేవి

**అనంతపురం మేజర్ న్యూస్ :** డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈబి దేవికి, ఇతర వైద్య అధికారులకు ఘనంగా శు భాకాంక్షలు తెలియజేశారు అలాగే కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ నారాయణస్వామి ,డాక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, డెమో త్యాగరాజు, గంగాధర్, ఎచ్ఈఈఓ నాగరాజు, కిషోర్, పణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 50 టన్నుల చక్కెర పంపిస్తామని వ్యాపారికి టోకరా...

**అనంతపురం క్రైం మేజర్ న్యూస్ :** వ్యాపారంలో భాగంగాచక్కెర కొనుగోలు చేస్తే.. సక్రమంగా సప్లై చేయకుండా ఆపేశాడని,తనకు న్యాయం చేయాలంటూ ఒక వ్యాపారి అనంతపురం వన్ టౌన్పోలీసులను సోమవారం ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. హర్యానాకు చెందిన బన్సల్ దగ్గర పాతూరుకు చెందిన కిరణ్ కుమార్ సుమారు 50 టన్నుల వరకూ చక్కెర కొనుగోలు చేశాడు.ఈ క్రమంలో రూ.1.50 కోట్ల నుంచి రూ. 2 కోట్ల వరకూ బన్సల్కు వివిధరూపేణా చెల్లించాడు. కొంత చక్కెరను లారీలలో పంపిన తర్వాత కొంతకాలానికి చక్కెర సప్లై చేయడం ఆపేశాడు. ఎంత అడిగినా స్పందించకపోవడంతో.. బాధితుడు 1 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,615 పెన్షన్లకు గాను 5279 పంపిణీ చేయడం జరిగిందని 94.02 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మండల వ్యాప్తంగా 2, 41,72,500 కోట్ల రూపాయలకు గాను 2,27,26,500 రూపాయలు పంపిణీ చేసినట్లు మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఈఓఆర్ డి శివరంజని తెలిపారు.





## హిర్డేహాల్‌లో ధనలక్ష్మి ఐరన్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణ

### పాల్గొన్న కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, మండల అధికారులు, రైతులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కర్మాగారంతో అట్టుడుకుతున్న ఈ ప్రాంత రైతులకు ఒక శాపంగా, మరో క విధంగా వరంగా అనిపించే ధనలక్ష్మి ఐరన్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ మంగళవారం మండల పరిధిలోనే హిర్దేహల్, పులకుర్తి, బొమ్మనల్ మండలం నెమకల్లు రైతులు పాల్గొన్నారు.. ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు అధ్యక్ష తన రైతులు మాట్లాడుతూ పంట పొలాలతో, మూగ జీవాలతో, తుప్పర పరిస్థితి ఇప్పటికి అనుభవిస్తున్నామని, ఇక్కడ ప్రాంత రైతులకు శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం తో శ్వాస కోస వ్యాధులు బాధపడుతున్నట్లు రైతులు తమ ఆవేదనను తెలిపారు.. ఈ సందర్భంలో మూడు గ్రామాల రైతులు కర్మాగారాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు రైతులు తెలిపారు. కర్మాగారం వద్దు బాబు ఆరోగ్యం పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు మునివేలు, శ్రీనివాసులు, రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, కనేకల్ ఎస్సై నాగమధు, బొమ్మనల్ ఎస్సై నబి రసూల్, గుమ్మగట్ట ఎస్సై ఈశ్వరయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి , పులకుర్తి సర్పంచ్ దోనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మనూరు జయరామ్.. మీ పాలనకు సలామ్

▸▸ మొదటి పేజీ తరువాయి

దాంతోపాటుగా ఎన్నో కోట్ల రూపాయలను నియోజకవర్గ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఏడాది పాలనలో గుంతకల్లులో చేసిన ఎన్నో అభివృద్ధి పనులలో కొన్ని మీ ముందుకు..

### నియోజకవర్గ అభివృద్ధికి నేనున్నానంటూ ఎమ్మెల్యే అడుగులు...

- గుత్తి మండలం బేతపల్లి వద్ద రీన్యూ సోలార్ ఎనర్జీ కంపెనీ ఏర్పాటు చేయడం వలన రూ.22వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చారు. దీంతో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.
- పామిడిలో కత్రిమల మరియు గార్లదిన్నె మండలం కొత్తపల్లి గ్రామాలకు పెన్నా నదిలో బ్రిడ్జి నిర్మాణం కొరకు 10 కోట్లు నిధులు మంజూరయ్యాయి.
- గుత్తి నుండి నాగసముద్రం కు వెళ్లే డబుల్ లైన్ రోడ్డుకు రెండు చోట్ల బ్రిడ్జి నిర్మాణమునకు 8 కోట్ల 68 లక్షలు మంజూరు. 4.నియోజకవర్గంలోని మూడు మండలాలకు 6 కోట్ల 50 లక్షలతో సిసి రోడ్లు మంజూరు.
- నెలగొండ మరియు నల్ల దాసరిపల్లి గ్రామాలకు బిటి రోడ్డు వేయుటకు గాను రెండు కోట్ల రూపాయలు.
- నియోజకవర్గంలో 150 పశువుల షెడ్ల నిర్మాణమునకు ఒక కోటి 80 లక్షలు మంజూరు.
- పశువులకు నీటి తొట్టెల నిర్మాణమునకు మరియు చెత్తతో సంపద తయారీ కేంద్రముల వద్ద చెత్త వేయు తొట్టల నిర్మాణమునకు ఒక కోటి రూపాయలు.
- నియోజకవర్గంలోని మూడు మండలాలకు ఒక కోటి 10 లక్షల రూపాయలతో సిసి డ్రైన్లు మంజూరు.
- గ్రామాలకు తాగునీటి సౌకర్యం మరియు అంగన్వాడి కేంద్రాలు మరియు బాలికల బీసీ వసతి గృహాలలో టాయిలెట్ నిర్మాణమునకు ఒక కోటి 84 లక్షల రూపాయలు.



- పామిడి మండలంలో ఒక డిగ్రీ కళాశాల మంజూరుకు శ్రీకారం .
- గుత్తి, పామిడిలలో కేజీబీవీ జూనియర్ కళాశాల నిర్మాణమునకు మూడు కోట్ల రూపాయలు.
- గుంతకల్ కేజీబీవీ స్కూల్ కాంపౌండ్ నిర్మాణమునకు 65 లక్షలు.
- గుంతకల్ ఎస్కేపి డిగ్రీ కళాశాలలో ఆరు కోట్లతో వసతి గృహ నిర్మాణానికి మంజూరు.
- గుంతకల్లు మరియు ఓబులాపురం వద్ద రెండు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.
- గుంతకల్లులో కొత్తగా సిసి రోడ్లు సిసి డ్రైన్లు కల్వర్టులు నిర్మాణాలు మరియు తాగునీటి సౌకర్యార్థం పైపులైన్లు నిర్మాణము తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నాలుగు కోట్ల 94 లక్షల రూపాయలు మంజూరు.
- గుత్తి లో కొత్త మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేయుటకు రెండు కోట్ల 43 లక్షల నిధులు మంజూరు. దీంతోపాటుగా రోడ్లు, భవనములు, న్యాయ, విద్య, వైద్య, దేవాదాయ వివిధ శాఖలలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

## రైతులకు రసాయన ఎరువుల వాడకంపై అవగాహన

### గడేకల్, డోలేకల్ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**విడపనకల్, మేజర్ న్యూస్ :** అన్నదాతలు వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలను పాటిస్తూ అవసరమైనంత వరకే రసాయన ఎరువులు వాడాలని, లేదంటే పెట్టుబడి ఖర్చులు పెరిగి, ఆశించ దిగుబడి రాకుండా తీవ్రంగా నష్టపోతారని వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని గడేకల్, డోనేకల్ గ్రామ పొలాల్లో ఏవో హెచ్ పెన్నయ్య పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతుల సాగుచేసిన మొక్కజొన్న పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ రైతులకు ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించారు. ఎకరాకు యూరియా 25 కేజీలు దుక్కిలోనూ, 25 కేజీలు మొక్క ఎదుగుదశలో అదేవి ధంగా 25 కేజీల యూరియా పూత సమయంలో వేసుకోవాలని సూచించారు. పొటాష్ 25 కేజీలు, సూపర్ ఫాస్ఫేట్ 25 కేజీలు దుక్కిలో వేసుకుంటే పంట ఎదుగుదలకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. మొక్కలు ఎదుగుదశలో కత్తెర పురుగు ఆశిస్తే ఏమా మెక్టిన్ బెంజోయట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా స్పైనోసాడ్ 0.3 ఎం.ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కైలాస నాద్, సచివాలయ సిబ్బంది విజయ్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ యొక్క మొదటి వీక్లీ మీటింగ్ డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ప్రెసిడెంట్ సుధీర్ కార్వా అధ్యక్షతన సెక్రెటరీ రవికుమార్, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ కమల, డాక్టర్ హిమబిందు, ఎన్ వి రేణుక రాణి, డాక్టర్ శ్రీనివాస్ గుప్తా డాక్టర్, కాకర్ల ప్రకాష్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ మంజూరు, డాక్టర్ కీర్తి కిరణ్ రెడ్డి, డాక్టర్ అలేఖ్య రెడ్డి, సుధీర్ కోడికొండ, డాక్టర్ గోవింద్ నారాయణ మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ రాధాస్వామి, ఓబులేష్ కుమార్, టీవీఎస్ అఖిల్ నాయుడు లను ఘనంగా సత్కరించారు. ప్రెసిడెంట్ సుధీర్ కార్వా మాట్లాడుతూ ఈరోజు డాక్టర్ బిసి రాయి జన్మదినం నీ డాక్టర్స్ డే గా సెలబ్రేట్ చేసుకుంటున్నారని తెలిపారు. డాక్టర్స్ యొక్క సేవలను కోవిడ్ సమయంలో కొనియాడారు. రొటేరియన్ బి సిరీస్ కుమార్, చంద్రశేఖర్ డాక్టర్స్, చాటర్ అకౌంటెంట్స్ వారి విశిష్టతను సమాజంలో కొనియాడారు. చార్టెడ్ అకౌంట్ ను ఒక నగగా వివరించారు. స్వర్ణకారు యొక్క పోట్లను సహించి ఒక నగా ఎలా రూపొందుతుందో ఒక చార్టెడ్ అకౌంటెంట్ మరియు డాక్టర్ సమాజానికి సేవ చేయడానికి తయారవుతారు. ఈ కార్యక్రమాన్ని ఇన్నర్ విల్ సెక్రటరీ పూలమాడ జ్యోతి చాలా అద్భుతంగా వివరించారు. ఈ కార్యక్రమాని దేవర్శెట్టి మాధవి లత, డివిఎస్, ఇన్నర్ విల్ సెక్రటరీ పొలమాడ జ్యోతి, మామా నీ సోమశేఖర్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు ప్రధాన కార్యదర్శి బి సిరీస్ కుమార్, సి ఎల్ ఎఫ్ ఒక్కల ఉమా, కోశాధికారి గుడిపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఒకేషనల్ సర్వీసెస్ పొలమాడ సత్యనారాయణ, లిట్రసి చైర్మన్ చంద్రశేఖర్, సెంట్రల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ సహాయ కార్యదర్శి, శ్రావణ్ కుమార్, విన్స్ చైర్మన్ డివిఎస్, మెంబర్షిప్ చైర్మన్ వి ఎల్ గుప్తా, టిఆర్ఎస్ చైర్మన్ వంకదారు ప్రదీప్ కుమార్, కమ్యూనిటీ సర్వీసెస్, మామా నీ సోమశేఖర్, సార్జెంట్ ఐటమ్స్ సీఎం రామాంజనేయులు, జీవీ లక్ష్మణ్, కేదార్, ధనుంజయ పాల్గొని విజయవంతం చేశారు.

## డాక్టర్ వృత్తి ఎంతో గొప్పది

### ప్రేమ, సేవతోనే వైద్యం చేయాలి - డా షరీఫ్ మహమ్మద్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అన్ని వృత్తులలో లో కల్లా డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రేమతోనూ సేవతోను రోగులకు సేవ చేయాలని డా షరీఫ్ మమ్మద్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కనేకల్ పట్టణం నందు ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం వైద్య అధికారులు సిబ్బందితో కలిసి డాక్టర్స్ దేను ఘనంగా నిర్వహించారు. డాక్టర్లు ఒకరికొకరు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షరీఫ్ మహ్మద్, డాక్టర్ నిరీష, డాక్టర్ రాజు, డాక్టర్ హర్ష మరియు మిగతా స్టాఫ్ నర్సులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధర్మ"వరం" గరం గరం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

వీరి విధానాల వల్ల అటు ప్రజలు ఇటు కార్యకర్తలు సైతం తమ అనుకున్న లక్ష్యాలు నెరవేరక ఉసూరు మనే పరిస్థితి ధర్మవరం నియోజకవర్గంలో నెలకొంటోంది. ప్రజా సంక్షేమం కోసం కూటమిలోని మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు పోయి నమ్ముకున్న కార్యకర్తలు ప్రజలకు మంచి చేయాల్సింది పోయి తమ ఆధిపత్యం కోసం ఆరాటపడుతుండడంతో అభివృద్ధి సంక్షేమం పూర్తిగా కుంటుబడుతోందన్న విమర్శలు నియోజకవర్గంలోనే కాదు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ధర్మవరంలో కూటమి అభ్యర్థి గెలిచిన ఇక్కడ కూటమిలోని పార్టీలు ప్రధాన ప్రతిపక్షాల కన్నా హీనంగా తయారవుతుం డడంతో ప్రతిపక్ష స్థానంలో ఉండాల్సిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికారం పార్టీ తరహాలో చాప కింద నీరులా తమ పనులు సులువుగా కానిచ్చుకుపోతూ మీసం మేలేసే పరిస్థితి ఇక్కడ లేకపోలేదు.

### అంతర్గతంగా ఒకరిలో ఒకరు కత్తులు దువ్వుతున్న వైనం.....

కూటమి ప్రభుత్వంలో ప్రధానంగా టిడిపి బిజెపి పార్టీల మధ్య ప్రత్యక్షంగా పరోక్షంగా కత్తులు దువ్వుకోవడం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీకి దాదాపు 95 శాతం ప్రజాబలం ఉండడం, బిజెపి పార్టీకి ఎమ్మెల్యేగా సత్య కుమార్ యాదవ్ గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు లభించడంతో ధర్మవరం అధికారం అంతా ఆయన చేతిలోకి మారిపోయింది. దీంతో అటు ప్రజాబలం ఇటు అధికార పవర్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోందని చెప్పవచ్చు. ఇందుకుగాను నాదే జరగాలంటూ ఒకరు కాదు కాదు నాదే జరగాలి అంటూ మరొకరు బీస్మించడంతో చివరికి ఇరు పార్టీలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి కూడా ఏర్పడనుంది. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే వారి మధ్య ప్రధాన చర్చకు దారి తీయడం విశేషం. వైసిపి కేడర్ ను పార్టీ లోకి చేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అది 'వాపు' గా మారుతుందని తెలియని బిజెపి పార్టీ సత్య కుమార్ యాదవ్ ఓటమికి శాయ శక్తుల పని చేయడమే కాకుండా వైసీపీలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని పార్టీలకు చేర్చుకుంటున్నారా అని నిట్టూర్పులు నిజ కార్యకర్తలు గుప్పిస్తున్నారు. వారి బాగోతం తెలిసిన మేము మీతో పాటు వారి దగ్గర కూర్చోవాలంటే ఎలా సాధ్యమవుతుందని టిడిపి క్యాడర్ ప్రశ్నిస్తోంది. అందులో తెలుగుదేశం పార్టీ ప్రశ్నించడంలో ఎటువంటి తప్పు లేదని పలువురు పేర్కొంటుండగా టిడిపి నాయకులు చేసేది కూడా ఎంతవరకు సమంజసమనే విమర్శలు లేకపోలేదు. టిడిపి నాయకులు కూడా వైసిపితో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని పలు వ్యాపారాలు, ఇతరత్రా కార్యక్రమాల్లో తల దూర్చుతున్నారన్న విమర్శలు బాహాటంగా వ్యక్తమవుతున్నాయి. చివరికి కూటమిలోని టిడిపి బిజెపి జనసేన పార్టీలు మాత్రం వైసీపీకి ఎటువంటి హాని జరగకుండా ఎవరికి అనువైన రీతిలో వారు రక్షణ కవచంలా అండగా నిలుస్తున్నారు అన్న విమర్శలు బాహాటంగా వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని అత్యంత విలువైన నివురు కప్పిన నిప్పులా.... 650-2 సర్వే నెంబర్లలో వైసీపీకి చెందిన బడా కాంట్రాక్టర్లు, కోటీశ్వర్లు పట్టాలు పొందితే ఆ పట్టాలు తొలగించి పేదలకు ఇవ్వాల్సింది పోయి వైసీపీ నాయకులకు అండగా నిలబడుతూ ఏకంగా దగ్గరుండి ఇళ్ల నిర్మాణం కొనసాగించడమేమిటంటూ బిజెపి వైపు నుంచి విమర్శలు వస్తున్నాయి. అదే ప్రాంతంలో వెనుకబడిన వర్గానికి చెందిన వైసిపి కౌన్సిలర్ ఒకరు రిజర్వు స్థలంలో మరొకరికి ఇచ్చిన పట్టాలను కొనుగోలు చేసి అపార్ట్మెంట్ నిర్మిస్తే ఆ వెనుకబడిన వర్గానికి చెందిన కౌన్సిలర్ పై కత్తి కట్టి ఎలాగైనా పడగొట్టాలని టిడిపి కి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంలో ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలి. 25వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు వైసిపి లోని కొందరిపై ప్రేమ, మరికొందరిపై కత్తులు దువ్వడంలో వారి పక్షపాత దోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

### విజయవాడ వేదికగా చేయి చేయి కలిపినా....

కూటమిలో నెలకొన్న అనైక్యత గుర్తించిన కూటమి లోని అధిష్టానం బిజెపిలోని ప్రజా ప్రతినిధిని పిలిపించి తనదైన శైలిలో అక్కడ జరుగుతున్న కూటమి నష్టం పై వివరించి భవిష్యత్తులో వివాదాలకు తావు లేకుండా సమన్వయం చేసుకోవాలని హితవు పలికినట్లు తెలుస్తోంది. దీంతో ఆ ప్రజా ప్రతినిధి తెలుగుదేశం ప్రధాన నాయకునితో పాటు మరికొందరిని ఆహ్వానించి సమన్వయం పై చర్చించినట్లు తెలుస్తోంది. టిడిపి తరఫున ప్రధాని నాయకునితోపాటు 50 మంది దాకా విజయవాడ వెళ్లి మంత్రి సత్య కుమార్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఏడాది కాలంగా వారి మధ్య నెలకొన్న పొరపక్ష్యాలను, విభేదాలను కూలంకశంగా చర్చించినట్లు తెలుస్తోంది. మా వైపు తప్పులు ఉన్న మాట ఒప్పుకుంటున్నానని భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఏ కార్యక్రమం జరిగిన ఏ ఫైల్ పై సంతకం జరగాల్సి ఉన్న మూడు పార్టీలు కలిసి ముందుకు వెళ్దామని ఇక మనస్పర్ధలకు తిలోదకాలు ఇవ్వాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. అందుకు టిడిపి బృందం ఒప్పుకున్న లోలోపల మాత్రం వారి మనసులో నాటుకుపోయిన అప నమ్మకం అనే మాట వారిలో ఇంకా వెంటాడుతూనే ఉంది. బిజెపి కి చెందిన ఆ ప్రజా ప్రతినిధి ఇలాంటి మాటలు గతంలో కూడా ఎన్నో చెప్పాడని అయితే అవన్నీ ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని ఇప్పుడు కూడా అదే జరుగుతుందంటూ తమ మనసులోని మాటను కొందరు టిడిపి నాయకులు బాహాటంగా వ్యక్తం చేస్తున్నారు. వీరి వ్యాఖ్యలు చూస్తుంటే భవిష్యత్తులో కూడా సఖ్యతగా ఉంటారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## హీరేహాళ్ మండల తెదేపా కన్వీనర్ గా కాదలూరు మోహన్ రెడ్డి ఎంపిక

### పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల తెదేపా కన్వీనర్ గా కాదలూరు మోహన్ రెడ్డి మంగళవారం పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ పెద్దల నుంచి ఆయనకు సమాచారం ఇచ్చారు. కాదలూరు మోహన్ రెడ్డి ప్రస్తుతం క్లస్టర్ ఇన్చార్జిగా, ఉన్న నేపథ్యంలో కన్వీనర్ గా పార్టీ పెద్దలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పార్టీ బలోపితానికి సాయ శక్తులు మేర పని చేస్తానని, మోహన్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకోవడంలో ముందుండి కార్యకర్తలు నడిపారు. ఈ క్రమంలోనే ఆయనకు మండల కన్వీనర్ పదవి వరించింది. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మోహన్ రెడ్డి అన్నారు. ఈ పదవి బాధ్యత అప్పగించిన పార్టీ పెద్దలకు, రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులకు, పార్టీ కార్యకర్తలకు మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## డెంగ్యూ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### వజ్రకరూరులో జాతీయ డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ దోమల వ్యాప్తి చెందకుండా తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. మంగళవారం వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దోమల వ్యాప్తి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఆరోగ్య సిబ్బందితో కలిసి జాతీయ డెంగ్యూ మాస్రోత్సవ ర్యాలీ నిర్వహించారు. తమ నివాసాల్లో నీటి నిల్వలు ఎక్కువ రోజులు ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ పరిశుభ్రత చర్యల్లో భాగంగా బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. దోమల ఆవాసాలైనా నీటి గుంతలు, టైర్లు, కూలర్లు లాంటివి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని, రోగుల పట్ల బాధ్యత వహించి వారికి మెరుగైన వైద్యం అందించి, బాధితులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం వైద్యులు తమ వంతు బాధ్యతగా భావించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది డాక్టర్ పావని చేతులమీదుగా కేకు కట్ చేసి, ఆమెకు వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం మనిషి ఎన్నో అంతుచిక్కని వ్యాధులతో సతమతమవుతున్నారని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దైవం కన్నా ముందగా గుర్తుకొచ్చేది వైద్యులేనని, అందుకే పెద్దలు వైద్యో నారాయలనో హరి అన్నారని డాక్టర్ పావని గుర్తు చేశారు. బాధితులకు అంకితభావంతో మెరుగైన వైద్యం అందించినప్పుడే వైద్యుల పట్ల రోగులకు నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. పేదలకు మరింత చేరువగా వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని, వైద్యం అందించడమే తమ బాధ్యతగా భావిస్తామని డాక్టర్ పావని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సి హెచ్ ఓ లు భవాని, హిమబిందు, హెబ్సిబా, భారతి, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జయపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం..

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటన..



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామం నందు బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు, ఈ సందర్భంగా కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలిరావాలని జయపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ నాయకులు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు పట్టణం 32వ వార్డు ట్రావెల్స్ బంగ్లా సర్కిల్ నందు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దేశ చరిత్ర లో ఏ రాష్ట్రములో కూడా అవ్వ తాతలకు 4000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వలేదని కేవలం మన నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో మాత్రమే సాధ్యం అని తెలిపారు. 32వ వార్డులో పర్యటించినపుడు కొంతమంది అవ్వ తాతలు నారా చంద్రబాబు నాయుడు తమ ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి మమ్మల్ని ఆదుకుంటున్నారని అన్నారని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి రెండు కళ్ళ లాగా చూసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్ గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి

### గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వెలిగొండ గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా ఏఈ ఐజయ్యను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ఫారం పాండ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని డ్వామా పీడిని ఆదేశించారు. మండల కేంద్రంలో పారిశుద్ధం సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వెలిగొండ గ్రామంలో కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు సేవ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా గ్రామంలో పింఛన్లు పొందుతున్న ఐదు మంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారిని పింఛన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుందా, సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుని, తమ కుటుంబాల్లో సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన వారుంటే వారికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకుమునుపు తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డుల గదిని పరిశీలించి, వాటి నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పే నాయక్, మండల ప్రత్యేక అధికారి కుష్బూ కొఠారి, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామీణ నీటి సరఫరా ఏఈ ఐజయ్య, డ్వామా వేణుగోపాల్ రెడ్డి, ఉపాధి ఏపీవో సుజాత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గం ప్రత్యేక అధికారి తిప్పే నాయక్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఉరవకొండ మండల ప్రత్యేక అధికారిని కుష్బూ కొఠారి, తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ తో కలిసి మంగళవారం మండలంలోని వెలిగొండ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. తొలిత గ్రామం సమీపంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం వెలుగొండ గ్రామంలో 2025 జూలై నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులు పి గోవిందరాజులు, జి. సిద్ధప్ప, డి. బొజ్జన్న వై కళ్ళ పింఛన్లు, పి వీణమ్మ వితంతు పింఛను, పి సుంకమ్మ,జె. పూర్వతమ్ముల వృద్ధాప్య పింఛన్లు ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అక్కడ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలోని చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేసి ఉమాదేవి అనే మహిళకు రేషన్ బియ్యాన్ని కలెక్టర్ పంపిణీ చేశారు. వెలుగొండ గ్రామపంచాయతీ కి సంబంధించి చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించే అక్కడ వర్మి కంపోస్ట్ తయారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ రూ.56,271ల నిధులతో అదనంగా మూడు చెత్త నింపే తోట నిర్మాణానికి భూమి పూజలు చేసే అక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎక్కడ చెట్లు లేవని, ప్రజలు మొక్కలు నాటాలని, మొక్కలు వృక్షాలుగా ఎదిగితే వర్షాలు అధికంగా కురుస్తాయని, దీంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం గ్రామస్తులు తమ వంతు బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అంచెలంచెలుగా హామీలు నెరవేరుస్తోంది

### టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పెన్షన్లు పంపిణీలో కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప గ్రామంలో ఎస్సీ కాలనీ నందు టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున చేతులు మీదుగా పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ బెలుగుప్ప మండల వ్యాప్తంగా 5650 పెన్షన్లు గాను దాదాపు 2.45కోట్లు రూపాయలు పంపిణీ జరుగుతుందని, అందులో భాగంగా బెలుగుప్ప గ్రామములో 975 మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని, ప్రభుత్వం చెప్పిన సూపర్ సిక్స్ లో భాగంగా ఇప్పటికే పెన్షన్లు, సంవత్సరానికి ఉచితంగామూడు సిలిండర్ల, విద్యార్థులకు తల్లికి వందనం ఇవ్వడం జరుగుతుందని, ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ ఇస్తారని, అలాగే ఆగస్టు నెలలో మహిళలకుఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని, తొందరలోనే కూటమి ప్రభుత్వంసూపర్ సిక్స్ లోని అన్ని సంక్షేమ పథకాలను అంచేలంచలుగా అమలు చేస్తుందని, ఉరవకొండ నియోజవర్గం బెలుగుప్ప మండలం నందు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చొరవ తీసుకుంటున్న సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎప్పుడు గుర్తించుకోవాలని తెలిపారు.




## కేశవరెడ్డిలో కాసుల చదువులు

**ఏటా 20% ఫీజు పంపు తల్లిదండ్రులకు పెను భారం..**

**యదేచ్ఛగా విద్యా హక్కు చట్టానికి తూట్లు...**

**జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని తల్లిదండ్రుల వేడుకలు**

**పుస్తకాలు విక్రయిస్తున్నారని సీజ్ చేసినా.. తీరు మారని కేశవరెడ్డి**

పుస్తకాల విక్రయంలో కేశవరెడ్డి రేటే సపరేటు. ఈ విద్యాసంస్థల్లో విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ.. ఒక పుస్తకాల విక్రయమే కాదు. తల్లిదండ్రులను వేదనకు గురి చేస్తున్న అనేక లోసుగులను అధికారులు పాఠకుల ముందుకు **నేటి దినపత్రిక సూర్య లో** కథనాల రూపంలో తీసుకొస్తాం.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం జిల్లా కేంద్రంలోని కేశవరెడ్డి విద్యా సంస్థలలో కాసుల చదువులు కొనలేక తల్లిదండ్రులు విలవిల్లాడుతున్నారు. ఈ విద్యాసంస్థలో చదువు'కొనాలంటే తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడాల్సిందే. ప్రతి ఏటా 20 శాతానికి పైగా ఫీజులు ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోతూ విద్యను అంగడి వస్తువుగా మార్చివేశారు. వేలకు వేలు ఫీజులు చెల్లించుకోలేక తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు.

ఫీజులు పెంపు ఒక్కటే కాదు.. యదేచ్ఛగా విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ.. పుస్తకాలు, యూనిఫామ్ వీరే స్వయంగా విక్రయిస్తున్నారు. ఎటా పెంచుకుంటూ పోతున్న అంత పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించలేము రాయితీ ఇవ్వాలని తల్లిదండ్రులు అడిగితే పరుష పదజాలంతో కేశవరెడ్డి సిబ్బంది మాట్లాడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మరి జిల్లా




విద్యాశాఖ అధికారులు స్పందించి కేశవరెడ్డిలో కాసుల చదువులకు స్వస్తి చెబుతారా..?

## అట్టహాసంగా జననేత రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు







- రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు
- అనంతలో రక్తదాన శిబిరం..
- అనాథలకు దుప్పట్లు పంపిణీ
- భారీ ఎత్తున విచ్చేసిన అన్ని ప్రజాసంఘాల నాయకులు శుభాకాంక్షలు వెల్లువ
- వేలాది మంది అభిమానులు, బంధుమిత్రులతో కిక్కిరిసిన రమేష్ గౌడ్ స్వగృహం
- క్రేన్ ద్వారా గజమాలలతో సత్కారం..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం జేఎన్టీయూ రోడ్ శారదనగర్‌లోని ఆయన స్వగృహం వద్ద ఆయన అభిమానులు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. పెద్ద సంఖ్యలో యువత రక్తదానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రమేష్ గౌడ్ అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీలకు అతీతంగా రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బంధుమిత్ర శ్రేయోభిలాషి అభిమానులతో ఆయన స్వగృహం కిక్కిరిసిపోయింది. పలువురు నాయకులు ఆయనను గజమాలలతో సత్కరించారు. అదేవిధంగా పుష్పగుచ్చాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. పలువురు ప్రముఖులు, పార్టీల నేతలు ఫోన్ల ద్వారా రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన వారికి రమేష్ గౌడ్ అభిమానులు భోజన వసతి కల్పించారు. అనంతరం రాంనగర్‌లోని అనాథ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే గుంటూరు, తెనాలి, రేపల్లె, విజయనగరం తదితర పట్టణాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పుస్తకాలు, అన్నదానం, దుప్పట్లు పంపిణీ, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈడిగ సంఘం పెద్దలు ఆదినారాయణ గౌడ్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చంద్రాచర్ల హరి, ప్రధాన కార్యదర్శి విష్ణు, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఐఎంఎం బాషా, జేఏసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మూర్తి, ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, వాల్మీకి సంఘం సాకే ఆదినారాయణ, బీసీ సంక్షేమ సంఘం పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, వడ్డెర సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్, హిందూపురం బీసీ నాయకులు కేఈ శ్రీకాంత్ గౌడ్, లబ్బే రాఘవ, వెంకటేశ్, అనిల్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ, భరత్, తాడిపత్రి నాయకులు సుబ్రమణ్యం, వెంకటేశులు, కళ్యాణదుర్గం నాయకులు మధు, శంకర్, పామిడి జగదీష్‌గౌడ్, దుర్గా గౌడ్, కదిరి శ్యాంబాబు, వైసీపీ రిలాక్స్ నాగరాజు, సుకేష్, కిరణ్, అంకే తేజ, గణేష్, వెంకట్, అచ్యుత్, రేణుకా యల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేష్ గౌడ్, రామ్మోహన్ గౌడ్, వైసీపీ మైనార్టీ నాయకులు హిద్దూ, ఆసిఫ్, పెద్ద ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్టులో..

మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలతో పోరాట పటిమతో బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు. బీసీ అనే పదాన్ని ఇంటిపేరుగా మార్చుకుని ప్రజల్లో నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడు.. పేదల పెన్నిధి బీసీ రమేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా విజయవాడలోని ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్టులో అనాథ పిల్లల ద్వారా కేక్ కటింగ్ చేసి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమా మహేశ్వర, విజయవాడ అధ్యక్షులు చెప్పాడా చందు, రెడ్‌క్రాస్ సొసైటీ మెంబర్ రఘు యాదవ్, విశ్వబ్రాహ్మణ నాయకులు లక్కోజు శివ, బీసీ నాయకులు జన, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో..

ఏ 7 కన్వెన్షన్ హాలులో వైసీపీ యువ నేత, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నాయకులు మంగళవారం నగరంలోని ఏ7 కన్వెన్షన్ హాలులో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ముఖ్యనేతలు అనంత చంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం రమేష్ గౌడ్ కేక్ కట్ చేయగా, ఆయనకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేయండి

## – మండల ప్రత్యేకాధికారి వరప్రసాద్



పామిడి, మేజర్ న్యూస్: మండలంలో అర్హులందరికీ పింఛన్లను సకాలంలో పంపిణీ చేయా లని మండల ప్రత్యేకాధి కారి వరప్రసాద్ పేర్కొన్నారు. మండలం లో పింఛన్ల పంపిణీని మంగళవారం ఎంపీడీఓ తేజోత్స్నతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఖాద ర్పేటలో పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలం అధికారులు, సిబ్బంది, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైద్యుల దినోత్సవం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆయా విభాగాలకు చెందిన వైద్యులను ప్రత్యేకంగా సన్మానించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆసుపత్రి ఉన్నతాధికారి ఇతర వైద్యులను సన్మానించి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధిలో మీ అందరి పాత్ర ఎంతో కీలకమని ప్రతి ఒక్కరూ తనకు అండగా నిలిచి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. తన ప్రత్యేక కార్యాచరణకు అందరి ఆలోచన విధానం ద్వారా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా అందరి వైద్యుల సహకారం ఎంతో అవసరమని సూచించారు. రోగులకు సేవ చేయడమే వైద్యుల ప్రధాన విధి అని తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## – హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర,, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని మాలే రొప్పం గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు వితంతువులు, వికలాంగులకు వారు పెన్షనర్ల ఇంటి వద్దకి వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వివరించారు. సమస్యలు విన్న ఆయన సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, ప్రజల సమస్యలను పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పలు శాఖల అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 7న ఈదుముడి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు తరలిరండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకున్న చారిత్రిక విజయం నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవం ఈనెల 7న ప్రకాశం జిల్లా ఈదుముడిలో నిర్వహించనున్న విజయోత్సవ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ విజయోత్సవాన్ని నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక గ్రామమైన ఈదుమూడి గ్రామ మాదిగ పెద్దలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు నిర్ణయించారని, గురువారం రాత్రి ఈదుమూడి గ్రామంలో ప్రార్థనా మందిరం కూడలిలో జరిగిన సన్నాహక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈదుమూడి గ్రామస్తుల పక్షంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ రెండు తెలుగు రాష్ట్రాల మాదిగ,మాదిగ అనుబంధ కులాల ఉద్యమ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు ఆహ్వానిస్తున్నామని, అందరిని తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెన్నకేశవులు, ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య అధ్యక్షులు మద్దెలచెరువు మల్లి, దళిత సంఘాల నాయకులు అనిల్ కుమార్, రామకృష్ణ, ఆకులేడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయండి

## – జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి పెండింగులో ఉన్న భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఎన్హెచ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి , ఎన్హెచ్ 544జి జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా రహదారులను విస్తృత పరిచి రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా మీదుగా వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఫారెస్ట్, పర్యావరణ, కోర్టు సంబంధిత అంశాలు, అభ్యంతరాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ఆయా ఆర్డీవోలు భూసేకరణ పెండింగ్ పనులను పునః పరిశీలించి వచ్చే సమావేశంలో సాధ్యాసాధ్యాల నివేదికలను సమర్పించాలన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించి జిల్లా పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.**NH 342:** ప్యాకేజీ బుక్కపట్నం మండలం బుచ్చైగారిపల్లి భూ సేకరణకు సంబంధించిన పనులపై సమీక్షించారు. ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. **ప్యాకేజీ 2:**పుట్టపర్తి మండలం అమగొండ పాళం గ్రామం ప్రజల సంబంధించిన పెండింగ్ బిల్లులపై సమీక్షించారు. ఎలాంటి పెండింగ్ లో లేకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదా రుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో , రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, వీవీఎస్ శర్మ, మహేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ హెచ్ వెంకట సుబ్బయ్య, ఎన్ హెచ్ ఎ ఐ, పిడి బి అశోక్ కుమార్, మేనేజర్ ముత్యాల రావు, డీఈ గిడ్డయ్య, ఆర్అండ్బి డీఈ నాగరాజు, ఏఈటి. కుల్లాయి రెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత పెంచలయ్య జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో 315వ రోజు 590 మందికి నిత్య అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు రవిశంకర్ మాట్లాడుతూ పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన మున్సిపల్ రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికుడు దివంగత బి పెంచలయ్య 61వ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో 250 మందికి అన్న దాన వితరణ చేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ క్షేత్రం కైవారం తాత ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, దివంగత పెంచలయ్య సతీమణి చిట్టెమ్మ, కుటుంబ సభ్యులు గంగాధర, లక్ష్మీ పాత్రికేయులు నాగరాజు, నాని, శృతి, దివ్య, సాయి శరణ్య, సేవాసమితి సభ్యులు వెంకటరమణప్ప, రామకృష్ణ, గొల్లన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : బోయ, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు మంగళవారం కదిరి పట్టణంలోని ఆయన స్వగృహం నందు ఘనంగా జరుపుకోవడం జరిగింది. బంగారు కృష్ణమూర్తి కి రాయలసీమలోని 8 జిల్లాలకు చెందిన జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పూలమాలలు వేసి దృశ్యాలవలు కప్పి ఘనంగా సన్మానించారు. సందర్భంగా నే పలువురు నాయకులు మాట్లాడుతూ బంగారు కృష్ణమూర్తి రాష్ట్రంలోని బోయ వాల్మీకుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎస్టి జాబితాలోకి బోయ వాల్మీకులను చేర్చేందుకు నిరంతరం తాము పోరాటం చేస్తున్నామని నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగానే బంగారు కృష్ణమూర్తి అభిమానులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ.. చిరు కానుకగా బహుమతులు బహుకరించారు. కార్యక్రమంలో 8 జిల్లాల వాల్మీకి సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పురం ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేయాలి

## మంత్రి సత్య కుమార్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : విజయవాడలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ని జిల్లా అధ్యక్షులు శేఖర్ తో కలిసి హిందూపురం బిజెపి నాయకులు స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సిటీ స్కానింగ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి కి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

దీనికి మంత్రి స్పందిస్తూ సిటీ స్కాన్ ఏర్పాటు చేస్తామని సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం, పరిగి, చిలమత్తూరు, లేపాక్షి, బిజెపి నాయకులు వేణుగోపాలరావు, వెంకట శివప్ప, చక్రవాణి రెడ్డి, నరసింహామూర్తి, హరి ప్రసాద్ రెడ్డి, ఉదయ్ కుమార్, ఆదిమూర్తి పాల్గొన్నారు.

# వైయస్ జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో పార్టీ ఎస్ ఆర్ ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నార్పల మండల నాయకులు రఘునాథ్ రెడ్డి, పుట్లూరు ఎంపీపీ రాఘవరెడ్డి, గార్లదిన్నె మండల నాయకుడు నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.



# తొలి ఏడాదిలోనే 90 శాతానికి పైగా హామీలు నెరవేర్చాం

-ఇంటింటికి వెళ్లి మనం చేసిన మంచిని వివరించండి
-నెల రోజుల పాటు డోర్ టు డోర్ వెళ్లాలి
-పార్టీ నాయకులు, కార్యకర్తలకు
ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ దిశా నిర్దేశం



**రాప్తాడు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 90% పైగా హామీలు నెరవేర్చామని.. ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి మనం చేసిన అభివృద్ధి గురించి సంక్షేమం గురించి వివరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి సంబంధించి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నుంచి నెల రోజుల పాటు నిర్వహించనున్నారు. బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కెఎస్ఎస్ సభ్యులు డోర్ టు డోర్ వెళ్లాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లోను ఒక రోజుకు 50 కుటుంబాలను కలవాలని.. ఇంటి వద్ద కనీసం ఐదు నిమిషాల పాటు మాట్లాడి ఏడాది కాలంలో మనం చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అభిప్రాయాలు, ఇంకా ఏవైనా సంక్షేమ పథకాలు అందాల అన్న అంశాల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను అలాగే వారి సమస్యల గురించి ఎప్పటికప్పుడు ఆ ఇంటి వద్ద నుంచే మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని... పార్టీ అధిష్టానం ఇచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం.. త్వరలో అమలు చేయనున్న అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాల గురించి వివరించాలన్నారు. అలాగే గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్మిస్తున్న రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా తెలియజేయాలన్నారు. రాప్తాడు సమీపంలో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే మనం రేమండ్ కంపెనీ తెచ్చిన విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సూచించారు.

# ధర్మవరానికి బీసీ ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు

- విద్యా సౌకర్యాల్లో విప్లవాత్మక మార్పులు
-మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవ, దూర దృష్టితో ధర్మవరం పట్టణానికి బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు చేయడం జరిగిందని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఈ హాస్టల్‌ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంగళవారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులతో కలిసి హాస్టల్ భవనం ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరానికే హాస్టల్ ప్రారంభించి విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ హాస్టల్ ద్వారా బీసీ విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజన సదుపాయాలు, చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించబడనుంది. ఇది విద్యారంగంలో సమానత్వాన్ని నెలకొల్పే దిశగా ముందడుగు కాగా, బీసీ వర్గాల విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన భూమికను అందించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, విద్యా ప్రోత్సాహానికి కట్టుబడి పనిచేస్తోందని, ఈ హాస్టల్ మంజూరే దానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, ఆకులేటి వీరనారప్ప, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందు నీళ్లు తాగి 11 గొర్రెల మృతి

-కొన్ని గొర్రెల పరిస్థితి విషమం



**తాడిమర్రి ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పూలబో బాయపల్లి గ్రామంలో జానకొండ సురేష్ ఆకులేటి ముత్యాలప్ప గుండ్లమడుగు సూరికి సంబంధించిన గొర్రెల మంద మేపు తూ ఉండగా మధ్యాహ్నం సమ యంలో గొర్రెలకు నీళ్లు తాగడానికి గొర్రెల కాపరులు నీటి తొట్టె వద్దకు తీసుకుని వెళ్లారు కానీ అప్పటికే తోట యజమాని తోటకు పిచికారి చేయుట కొరకు తొట్టెలో ముందు కలిపినట్లు తెలియక గొర్రెలకు తాపారు అందులో 10 నుంచి 30 గొర్రెల దాకా నీటి తొట్టె వద్దకు వెళ్లాయి అందులో ఏడు గొర్రెలు అక్కడికక్కడే మృతి ఒక్కొక్క గొర్రె పొట్టేలు విలువ 20 వేల నుంచి 25 వేల వరకు ఉంటుందని గొర్రెల కాపరులు తెలియజేస్తున్నారు ఇంకా మిగతా గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని వెటర్నటి డాక్టర్ యూనస్ తెలిపారు అలాగే పిన్నదరి గ్రామంలో పటాన్ బాబా ఫక్రుద్దీన్ అనే వ్యక్తి సంబంధించిన రెండు పొట్టేలు కరెంటు స్తంభం వద్ద గడ్డి మేపుతూ అర్థు వైరకు నీరు పోసిన గుంతలో కరెంటు షాకు గురై చనిపోయాయి వాటి విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందని యజమాని తెలియజేస్తున్నాడు ఇంకా మిగిలిన గొర్రెల పరిస్థితి గమనించి డాక్టర్ల బృందం అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహించారు ఈ గొర్రెలు కాపరులను ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించి విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు ఈ సంఘటన స్థలానికి శ్రీ సత్య సాయి జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగిటి రమేష్ గౌడ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ల చిన్న పార్థసారథి మరియు గ్రామ ప్రజ లు చేరుకుని గొర్రెలు కాపులను ఓదార్చారు.

## అర్హులందరికీ పెన్షన్ అందించడమే ధ్యేయం

- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అర్హత గల వారందరికీ కూడా పెన్షన్లు అందజేయడమే మా ధ్యేయం అని మున్సిపల్ కమిష నర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భ ంగా వారు పట్టణములోని వివిధ వార్డులలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వారి ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్దిదారుల ద్వారా ఆరా తీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో 17,906 మంది పెన్షన్ దారులకు ఏడు కోట్ల 22 లక్షల 75 వేల రూపాయలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. మొత్తం మీద 96 శాతం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల రెండవ తేదీ లోపల పూర్తి దశలో పెన్షన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. పెన్షన్ లో 4000 రూపాయలు 6000, 10,000, 15,000 రూపాయలు జాబితా ప్రకారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ ఉదయభాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యుల దినోత్సవం



**ధర్మవరం మేజర్ న్యూస్:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పట్టణంలోని రిషి పాఠశాలలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రిషి పాఠశాల డీన్ ఆఫ్ అకాడమిక్ కరణ్ స్వరూపాసింగ్ మా ట్లాడుతూ... సమాజంలో వైద్యులపాత్ర ఎంతో కీలకమైనదన్నారు. వైద్యుల దినోత్సవాన్ని రిషిపాఠశాలలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ ఆదిశేషులను సత్కరించారు. భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ... వైద్యుల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ అలాగే పాఠశాల స్థాయి నుంచే వైజ్ఞానిక వైఖరులు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలవైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని పాలసముద్రం పంచాయితీలోని కాటేపల్లి గ్రామం మరియు వడిగేపల్లి గ్రామాలలో రైతు సేవాకేంద్రాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాగి మరియు మినుము విత్తన మినికిట్స్, మొక్కజొన్న మరియు వేరుశనగలో విత్తనశుద్ధి, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ స్ప్రేయర్, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సేవాకేంద్రం సిబ్బంది, నాయకులు, రైతులు ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం మేజర్ న్యూస్:**ధర్మవరం ఏరియా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ తిప్పేంద్రనాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మాధవి ఆయనకు పదవీబాధ్యతలను అప్పగించారు. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో గైనకాలజిస్టు వైద్యురాలిగా విధులు నిర్వహిస్తానని మాదవి పేర్కొన్నారు. తిప్పేంద్రనాయక్ ధర్మవరం ఏరియా ఆస్పత్రిలో సివిల్ జనరల్ సర్జన్ విధులు నిర్వర్తించేవారని, అయితే మధ్యలో ఇన్చార్జ్ డీసీహెచ్ఎస్ పనిచేసేవారు. దీంతో రిలీవ్ అయి యదాస్థానమైన ధర్మవరం సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తిప్పేంద్రనాయక్ మాట్లాడుతూ..... పేదల ఆరోగ్యం పట్లప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. రోగులకు సక్రమంగా వైద్యసేవలు అందించేలా చర్యలు చేపడుతామన్నారు.

## ఆశాకార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోండి



**ధర్మవరం మేజర్ న్యూస్:**పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని నేసే పేటలో ఖాళీగా ఉన్న ఆశాకార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ గౌతమి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఖాళీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసు విన్నామన్నారు.దరఖాస్తు చేసుకునే వారు ఒక్కొక్కరు రెండు సెట్స్ అప్లికేషన్లు శివానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్కు ఈనెల4వతేదీలోగా సమర్పించాలన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని కలిసిన నాయకులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పివి ఎన్ మాధవ్ ను రొద్దం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో రొద్దం మండల బీజేపీ అధ్యక్షుడు కేశ పవన్ కుమార్, నీరుగంటి వేణుగో పాల్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించండి

## – తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని రైతుల సమస్యలుపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ షర్మిల ను కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన రైతు సమ స్యలపై తహసీల్దార్తో చర్చించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన రీసర్వేతో రైతులకు ఎన్నో సమస్యలు తలెత్తాయన్నారు. భూముల వివరాలు పక్కాగా లేకపోగా తప్పుల తడకగా ఉన్నాయన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలుపై తహసీల్దార్ షర్మిల సానుకూలంగా స్పం దించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్చౌదరి, టీడీపీ నాయకులు పీసే జయరాం, హనుమంతరెడ్డి, రాజు, రఘునాథెడ్డి, శివ, పురుషోత్తం, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవతో రైతులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ తో రైతులను ఆదుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పెద్దవడుగూరు లోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యా దవ్ ఆధ్వర్యంలో నాయకులు నారాయణ శ్రీనివాస్ రెడ్డి సుధాకర్, నాగేంద్ర, రంగనాయకులు హుస్సేన్ పీరా రఘురామయ్య తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినటువంటి అన్నదాత సుఖీభవ ఇప్పటివరకు రైతుల ఖాతాలో జమ కాలేదని ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ కాలం అయినందున ప్రతి రైతుకు పెట్టుబడి నిమిత్తము అవసరమైనందున ప్రభుత్వము స్పందించి తప్పక అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయాలని కోరారు

# పదవి విరమణ పొందిన హెచ్ఎంకు ఘన సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలోని మనూరు మోడల్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయు లుగా పనిచేస్తున్న శ్రీనివాసులు పదవి విరమణ పొందగా, మంగళవారం కదిరి పట్టణం లోని ఎన్జీవో హెూం నందు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన సన్మానించారు. హెచ్ఎం శ్రీనివాసులు ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షులుగా యుటిఎఫ్ కు సుదీర్ఘంగా సేవలందించినట్లు తెలిపారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యుల తో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివా సులు, కార్యదర్శి తాహిర్ వలి, రెడ్డిపల్లి సోమ గట్టు రెక్క మాను ఉన్నత పాఠశాలల హెచ్ ఎంలు రమణారెడ్డి, జంషీర్, శంకర్ రెడ్డి, ఖాదర్ వలీ, సీనియర్ నాయకులు ఆనంద్, మల్లికార్జున, ఆజామ్, సునీల్, సంతోష్, తో పాటు వివిధ మండలాల యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే

అమరాపురం మేజర్ న్యూస్ జులై 01: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన డాక్టర్స్ డేకు ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు ఈరన్న మండల పరిపాలనాధికారి ఆరాధ్య, డాక్టర్ మనోహర్ నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, డాక్టర్లు ప్రాణాన్ని పురుడుపోస్తారని, డాక్టర్ వృత్తి బాధ్యత కాదు అది ఒక ధర్మం అని డాక్టర్ అంబరీష్ బాబు తెలిపారు. ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ డాక్టర్లు వృత్తి యొక్క బాధ్యతను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి లు, ఎంపీహెచ్వోలు, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి, త్రిలోక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో జవాబుదారీగా ప్రజల కోసం పని చేస్తాం

## – ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలు చేశాం – పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ మని పాలన కొనసాగిస్తుందని పుట్టపర్తి నియోజకవ ర్గశాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలోని నల్లమాడ మండలం వెళ్ళమద్ది పంచాయతీలోని కొత్తపల్లి తండాలో మంగళ వారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులు, వితంతు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేపట్టారు. నల్లమాడ మండలంలోని కొత్తపల్లితండా, రెడ్డిపల్లి , కమ్మవారిపల్లి ,నల్లమాడ ,చౌటకుంటపల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగానే శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాట్లా డుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రజల సంక్షేమం, అభి వృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి జవాబు దారీగా పనిచేస్తున్నా మని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏడాదిలోపే సుమారు 80 శాతం హామీలను అమలు చేశామని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం ఇదేనని సగర్వంగా చెప్పుకొనే స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నా మన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన అనేక సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి న బాధ్యత మనంద రిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ ను 4వేలకు పెంచి ఒకే రోజులో 66 లక్షల కుటుంబాలకు 4400 కోట్లు లబ్ధిదారులకు అందజేస్తోందని తెలిపారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.13వేలు తల్లి ఖాతాలో డబ్బులు అందజేశా మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మైలే శంకర్ ,టీడీపీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి ,మంజునాథ్ రెడ్డి ,సలాం , బుట్టి నాగభూషణం నాయుడు ఉత్తమ రెడ్డి గోపేపల్లి రామచంద్ర ,నాగరాజు, పాపారాయుడు, గన్ రెడ్డి, శివారెడ్డి, అరవింద్, అభినయ్ , తెలుగు మహిళా నాయకురాలు మణి కుమారి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పీవీఎన్ మాధవ్ నియామకంపై హర్షం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష పదవిని అధిరోహించిన పీవీఎన్ మాధవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థి దశలో ఏబీవీపీ కార్యకర్తలు తన రాజకీయ జీవితం ప్రారంభించిన పీవీఎన్ మాధవ్ అనంతరం శాసన మండలి సభ్యుడిగా రాష్ట్ర ప్రజలకు సేవలందించారు.నిరుద్యోగ యువత కోసం గళమెత్తిన నాయకుడిగా విశాఖ లో విజయం సాధించి, ప్రజలకు అండగా నిలిచారు. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ భాగస్వామిగా బీజేపీ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా నూతన కార్యాచరణను మాధవ్ రూపొందిస్తారని శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పీవీఎన్ మాధవ్ కి అభినందనలు తెలియజేస్తున్నాను.మాధవ్ కి అనంతపురం జిల్లాతో అనుబంధం ఉందని వారు ఈ జిల్లా అల్లుడని కావున విశాఖ నుంచి అనంతపురం వరకు ఉన్న అన్ని జిల్లాల సమన్వయంతో ముందుకు వెళ్లాలని సందర్భంగా సూచించారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన

## – పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట



నల్లచెరువు, మేజర్ న్యూస్ :పేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నట్లు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని ఉబిచెర్ల గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. మండల కన్వీన రాజశేఖర్, టిడిపి నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మె ల్యే ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ లబ్ధిదారులకు మొత్తాన్ని పెంచుతూ పింఛను అందజేస్తున్నారని, గత ప్రభుత్వాలు ప్రజలను మోసపూరితమైన హామీలతో ప్రలోభ పెట్టి ప్రజలను మభ్య పరిచారన్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులకు అండగా ఉంటూ ఇచ్చిన హామీ మేరకు కుటుంబంలో ఎంత మంది చదువుకునే విద్యార్థులు ఉంటే అంతమందికి కూడా అమ్మకు వందనం కార్యక్రమంలో అమ్మకు వందనం నిధులను జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో గడిచిన సంవత్సర కాలంలో 90% పథకాలను అమలుపరిచిందన్నారు. ఇచ్చిన హామీల మేరకు పేదల జీవితాల్లో వెలుగులు చూస్తున్నామని, అనంతరం టిడిపి సీనియర్ నాయకులు నర్సారెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించి. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి. ప్రత్యేక అధికారి సూర్యనారాయణ. తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా,ఏవో రాజశేఖర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి. కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి. మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రియ.వీఆర్వో అరవింద్ సర్వేయర్ సుజాత. వెల్ఫేర్ అసిస్టెంట్ జయమ్మ. డిజిటల్ అసిస్టెంట్ అజయ్.మాజీ మండల కన్వీనర్ శివారెడ్డి.మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, నాగభూషణ్ నాయుడు, సర్పంచులు హర్షవర్ధన్ నాయుడు, నాగరాజు. మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ మాబూసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు తవళం వేణు,ఎద్దుల అంజనప్ప, కౌలేపల్లి మాజీ సర్పంచ్ ఉరాతి చంద్ర. కిరణ్ నాయుడు. రమేష్ నాయుడు, బీసీ మండల అధ్యక్షులు దేవేంద్ర గౌడ్, కావిడి ప్రవీణ్ కుమార్. మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి.బురుగుపల్లి మాజీ సర్పంచ్ ఆంజ నేయుల,. యువ నాయకులు సతీష్ చౌదరి, జక్క లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, భయ్యారెడ్డి, అల్లా బకాష్, ఆంజ నేయులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆసుపత్రి సేవలకు వినూత్న ఆలోచన

## – 89777 69871 నంబరుతో సమస్యల పరిష్కారానికి శ్రీకారం

## – వైద్యం అందకపోయినా సమస్య ఎదురైనా అనునిత్యం అందుబాటులో..

**అనంతపురం మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనేక మంది రోగులు వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి ఎంతో ఆశతో వస్తుంటారు. వారికి సకాలంలో సరైన వైద్యాన్ని చేరువ చేయాలనే వినూత్న ఆలోచనతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ప్రత్యేక చొరవ చూపి 8977769871 నంబరుకు ఫోన్ ద్వారా వారి సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. రోగులకు ఎలాంటి సమస్య ఎదురైన వారిని ఎవరైనా డబ్బులు అడిగిన వైద్యం కోసం నిర్లక్ష్యం వహించిన వారికి ఎదురయ్యే ఎలాంటి సమస్య అయినా పరిష్కరించేందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ 24 గంటలపాటు అందుబాటులో ప్రత్యేకంగా వైద్యాధికారిని ఏర్పాటు చేసి వారి ద్వారా సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో శ్రీకారం చుట్టారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న అనేక సమస్యలు రోగులు అనుభవిస్తున్న బాధలను తీర్చేందుకు ఆయన ప్రత్యేక కార్యచరణను ఏర్పాటు చేసి ఇప్పటికే కొత్త ఆలోచనలతో వైద్యాధికారులను సంస్థాగతం చేసి వారి సూచనలతో ముందుకు వెళుతున్నారు. మరోవైపు ప్రజా ప్రతినిధులను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తూ వారికి తన ఆలోచన ధోరణిని వివరించారు. ఆసుపత్రి సేవలకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వాటిని అధిగమించేందుకు రోగులు వారి సహాయకులు నంబర్లు సంప్రదిస్తే వారికి వైద్యాన్ని అందుబాటు




చేయడమే కాకుండా వారికి ఎదురైన సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారి ఆలోచించని ఇలాంటి వినూతమైన ఆలోచనకు ఆయన శ్రీకారం చుట్టారు. వైద్యం అందుబాటులో లేకపోయినా, వైద్యులు లేకపోయినా, మందులు అందుబాటు లేకున్నా, ఆసుపత్రి ప్రాంగణానికి సంబంధించి ఎలాంటి సమస్య ఎదురైన దానిని అధిగమించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా ప్రత్యేక వైద్యాధికారిని ఏర్పాటు చేసి వారు రోగులకు వారి సహాయకులకు నిత్యం సేవలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ఎంతో అభివృద్ధి సాధించాలని కోరుకుందాం.

### ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రోగులకు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా వారికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కొత్త




ఆలోచనతో వెళ్లిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆలోచనను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. రోగుల కోసం రోగుల కు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా వెళుతున్న వారికి తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని, మరింతగా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టి రాష్ట్ర మంత్రి కూడా ప్రజలకు వైద్యాన్ని చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎంతో కృషి చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ప్రజలకు చేరువ చేయడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ డాక్టర్ శ్రీనివాస శౌరి, డాక్టర్ సౌజన్య కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, బుగ్గయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## శాకాంబరిగా గంగాభవాని



పామిడి, మేజర్ న్యూస్ :పట్టణంలోని బెస్తవీధిలోని గంగాభవాణి (గంగమ్మ) శాకాంబరిగా మంగళ వారం ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆషాడమాసం తొలి మంగళ వారంను పురస్కరించుకొని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఫలాలు, పుష్పాలు, కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరిగా అలంకరించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కదిరి నియోజకవర్గం లోని పలువురికి మంజూరైన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పట్టణం లోని ఆర్ అండ్ బి బంగ్లా నందు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 16మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 11,17,517లు ఆర్థిక సాయం మంజులైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వివిధ జబ్బులతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలకు భద్రత ఏది?

## – పరిమితికి మించి బస్సులో విద్యార్థులు

## –బెల్లా స్కూల్ బస్సుకు కనిపించని విండోమెష్




పరిగి మేజర్ న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యాజమాన్యం కల్పిస్తున్న బస్సు సౌకర్యం విద్యార్థుల పట్ల యమకూపంగా మారుతున్నాయి ష్ ర్టిఏ ప్రకారం స్కూల్ బస్సులకు ప్రత్యేకంగా విండోమేశ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పాఠశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదు. దీంతో పిల్లలు రోడ్డుపై బస్సు వెళ్లేటప్పుడు ఎదుటి వాహనం చూసుకోకుండా చేతులు బయటకు పెట్టి ఊపుతుంటారు ప్రమాదం ఏదైనా జరిగితే పిల్లల చేతులతో పాటు తలకు గాయాలు తగిలే అవకాశం కచ్చితంగా ఉంది అంతేకాక వాహనానికి తగ్గట్టుగా విద్యార్థుల సంఖ్యను బస్సులో సర్దుబాటు చేయాలి వీటికి విరుద్ధంగా ఒకే బస్సులో 100 మంది పిల్లల వరకు ఫుట్ బోర్డులో కూడా ఎక్కించుకొని ప్రయాణం చేస్తున్నారు ఏదైనా ప్రమాదం జరిగి నష్టపోయినప్పుడు తప్పు ఆర్టీఏ అధికారులు కూడా ఏమి పట్టించుకోవడం లేదు స్థానికంగా పోలీసులు కూడా ఏమి పట్టనట్టు ఉన్నారు పిల్లల భద్రతను ఆలోచించి ప్రైవేటు పాఠశాలలో నిర్వహించే బస్సులకు నిబంధనల ప్రకారం నడపాలని తల్లిదండ్రులను కోరుతున్నారు.

## నిరుపయోగంగా మరుగుదొడ్లు



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉద్యో గులకు మరుగుదొడ్లు గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని, వారి ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్లు నిర్మించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన మరుగుదొడ్లు నీటి సౌకర్యం లేక వృధాగా మారాయి. ప్రస్తుతం మరుగుదొడ్లు నిర్మించిన ప్రాంతమంతా పిచ్చి మొక్కలు పెరగడం జరిగింది. పైప్ లైన్లు, పరికరాలు వినియోగంలో లేకపోవడంతో పాడైపోతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సౌకర్యం కల్పించి మరుగుదొడ్లను వినియోగం తీసుకురావాలని కోరుతున్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్వరూప రెడ్డికి సన్మానం

పరిగి మేజర్ న్యూస్:కనిపించని దైవాన్ని నిత్యం పూజిస్తే, కనిపించే దేవుళ్లయిన వైద్యులను నిరంతరం కాపాడుకోవాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. పరిగి మండల0 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి డా. స్వరూప రెడ్డి పాటు తిమ్మారెడ్డి ఫార్మసిస్ట్ వరలక్ష్మి చంద్రకళ నాగమ్మ శాలువాతో సన్మానించారు. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్య సమాజానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అంకిత భావంతో అవిశ్రాంత సేవలందిస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న వైద్యుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఎంతో మందికి పునర్జన్మనివ్వడమే కాకుండా వారి జీవితాల్లో సరికొత్త ఆశలను చిగురింపజేస్తున్నారని కొనియాడారు.ఇండియాలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1991 నుంచి నిర్వహిస్తున్నారు. ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా.. జూలై 1వ తేదీన ఈ డాక్టర్స్ డే నిర్వహి స్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలప్ప హక్కులపై మురళి రాజు శివప్ప అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ విస్తృతస్థాయి సమావేశానికి తరలిరండి

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని మారుతీరాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించనున్న నియోజకవర్గ విస్తృ తస్థాయి సమావేశానికి కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గక్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లిమహేశ్ చౌదరి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ లు పిలుపు నిచ్చారు. స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగే నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంపై టీడీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమతం కాటమయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటి వరకు పూర్తిచేసిన గ్రామస్థాయి కమిటీలు, పట్టణ కమిటీలు, బూత్ కన్వీనర్ల వాటిపై టీడీపీ నేతలతో చర్చించి ఏడాది పాలనలో మనం చేసిన అబివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. భవిష్యత్తులో చేపట్ట బోయే పథకాల గురించి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశానికిముఖ్యఅతిదిగా నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ హాజరవుతు



న్నారన్నారు. కావున నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అనుబంధసంఘాల నాయకులు పెద్ద ఎత్తుతరలివచ్చి విజయవంతంచేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పోతుకుంటలక్ష్మన్న పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, గొట్లూరు శీన, చింతపులుసుపెద్దన్న, అద్రమహేశ్, బొట్టుకిష్ట, బీరేశీన, ధనుంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కమ్మూరు గణేష్

**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గత జూన్ నెల నుండి గ్రామ గ్రామాన ఎం.ఆర్.పి.ఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకొంటూ గ్రామాలలో ఏబిసిడి వర్గీకరణ కోసం ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మాదిగ జాతి ముద్దుబిడ్డ, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా, గ్రామం మొదలుకొని మండల స్థాయి, నియోజకవర్గాల స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు లో భాగంగా, మంగళవారం కూడేరు మండల ఎంఆర్పిఎస్ మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఎమ్మార్పీఎస్ మండల వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా, దాసరి గణేష్ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దండోరా రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న,మహాజన సోషలిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నల సూర్యనారాయణ, వీరి ఆధ్వర్యంలో మండల కమిటీని ప్రకటించడం జరిగినది. కమ్మూరు గ్రామ నివాసి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి గణేష్,ని ఎన్నుకోవడం జరిగింది. మండలకార్యవర్గ సభ్యులుగా మనవల రాముని ఎన్నోకోవడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి గణేష్ విలేకరులతో మాట్లాడుతూ. నాకు ఎమ్మార్పీఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకోబడిన మండల జిల్లా రాష్ట్రస్థాయి ఎమ్మార్పీఎస్



నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగ దండోరా వ్యవస్థాపకులు. జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తామని మాదిగ జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తానని మాదిగల న్యాయం కోసం సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన మనసులోని మాట తెలియజేశారు. ఈ సందర్భంగా గణేశుని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్మూరు కుంటప్ప గారి వన్నూరప్ప, కలగళ్ల ముత్యాలు, కలగళ్ల కిరణ్,నరసింహులు, నాగిరెడ్డిపల్లి వెంకట రాముడు, కరట్లపల్లి రామాంజనేయులు, నారాయణపురం ముత్యాలు, స్థానిక కుదేరు గ్రామ దళిత నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసినకౌన్సిలర్ విజయ్ కుమార్

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని నదలపాడు 33 వ వార్డులో మంగళవారం పెన్షన్ల పంపిణీ చేయు కార్యక్రమంలో కౌన్సిలర్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పెన్షన్ లబ్ధిదారులకు అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ నందలపాడు లో ఉన్న 323 పెన్షన్ లబ్ధిదారుల కు రూ. 14,56,500 నగదు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతినెలా 1న పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శ్రీనివాసులు, సిబ్బంది రామయ్య, భాను, శిల్ప, ఇజ్రాయిల్, రామాంజినేయులు, ఓబిలేసు పాల్గొన్నారు.

## చౌక దుకాణాలు తనిఖీ చేసిన సి.ఎస్.డి.టి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో పలుచోట్ల ప్రభుత్వం చౌక దుకాణాలను సి.ఎస్.డి.టి మల్లేష్ ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నిత్యవసర సరుకుల పంపిణీ పరిశీలించారు. అనంతరం ఆయన డీలర్లతో మాట్లాడుతూ కార్డుదారులకు అక్రమంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. రేషన్ పంపిణీలో తూకాల అవకతవకలు ఉంటే డీలర్లపై చర్యలు తప్పవు అన్నారు. అలాగే ప్రతి రేషన్ షాప్ లో ఉదయం 6గం నుండి డీలర్లు ప్రజలకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. అలాగే కార్డుదారుల సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర పుస్తక ఆవిష్కరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర పుస్తక ఆవిష్కరణను విరసం రచయితలు పాణి, వరలక్ష్మి,నాగేశ్వరచారి,లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మాజీ మావోయిస్టు అగ్రనేత లోచర్ల పెద్దారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా పెద్దారెడ్డి అక్షరికరించిన కొండపల్లి సీతారామయ్య మార్క్సిస్ట్ పాఠాలను కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రగా పుస్తక రూపంలో అనువదించి స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. లోచర్ల పెద్దారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లోచర్ల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి విరసం రచయితలు పాణి, వరలక్ష్మి,నాగేశ్వరచారి లు ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కొండపల్లి సీతారామయ్య కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఆయన తన అనుభవాన్ని సిద్ధాంతాన్ని రెండిటిని జోడించి భారతదేశంలో జరగవలసిన విప్లవోద్యమ తీరుతెన్నులను వివరించారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లోచర్ల పెద్దారెడ్డి విప్లవోద్యంలో పేద ప్రజల కోసం చేసిన పోరాటాలు,ఆయనతో తమకు ఉన్న సాన్నిహిత్యంను పలువురు వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు కవులు కళాకారులు వివిధ ప్రజా సంఘాల నేతలు, పెద్దారెడ్డి విప్లవోద్యమ సహచరులు హాజరయ్యారు.

## 3న ప్రైవేట్ పాఠశాలలు బంద్

### జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జూలై మూడవ తేదీన అన్ని ప్రైవేటు పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ పాఠశాలల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా తెలిపారు. ఆర్టిఇ (విద్యా హక్కు చట్టం)కి సంబంధించినటువంటి పలు వివాదాస్పద అంశాల గురించి ప్రభుత్వం వారి నుండి ఎలాంటి స్పష్టత రాకపోవడం కు నిరసనగా మూడవ తేదీన అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి సహకరించాలని కోరారు.



## సిపిఐ శాఖ కమిటీ ఎన్నిక

**కూడేరు మేజర్ న్యూస్:.** కూడేరు మండల కేంద్రంలోని అనంత వెంకటరెడ్డి కాలనీలో మంగళవారం సిపిఐ శాఖ కమిటీని మండల కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా ధనరాజ్. అధ్యక్షులుగా వెంకటేష్. సహాయ కార్యదర్శిగా నారాయణస్వామి. కమిటీ సభ్యులు



లక్ష్మి దేవి. గీత. కవిత. లక్ష్మి. మల్లేశ్వరి. లక్ష్మీబాయిలను ఎన్నకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు. మలరాయుడు రైతు సంఘం మండల కార్యదర్శి రమణ. సీనియర్ నాయకులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనులు కల్పించి రోజు వేతనం 600 ఇవ్వాలి

### కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు. ఎంపీడీవో ఆఫీస్ నందు ఉపాధి హామీ .ఇ.సి .రాజేష్ కు మంగళ వారం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కేవలం 532 మందికి మాత్రమే ఉపాధి పనులు



కల్పించారని. వెంటనే అన్ని గ్రామాలలో అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు పనులు చేసిన ఉపాధి శ్రామికులకు ఏడు వారాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రతి జాబు కార్డుకు 200 రోజులు పనులు కల్పించి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ మేట్లకు పారితోషకం చెల్లించి మెడికల్ కిట్టు టేపు సెల్లు అదనపు వేతనం ఇవ్వాలని ఉపాధి హామీ సిబ్బంది టి ఏ లు ఎఫ్ఏ లు గత ఆరు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్. చేశారుఈకార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి రామయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కరీం సబ్ రాధాకృష్ణ రైతు సంఘం నాయకులు వెంకటేష్ వీరప్ప తదితరులు పాల్గొన్నారు

## జేఎన్టీయూఏ బీటెక్, బి.ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో ఏప్రిల్, మే నెలలలో నిర్వహించిన పరీక్షలు బీ. టెక్ మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ, బీ.టెక్ మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ ఫలితాలు బీ.టెక్ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 20), (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ ఫలితాలు, బీ. ఫార్మసీ మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19) రెగ్యులర్, సప్లిమెంటరీ, బీ.ఫార్మసీ మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 15) సప్లిమెంటరీ మరియు బీ.ఫార్మసీ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రధించాలని తెలిపారు



## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో బంగారు కృష్ణమూర్తి పుట్టినరోజు వేడుకలు

అమడగూరు,మేజర్ న్యూస్ : పేదల పెన్నిధి, నిరు పేదల ఆశాజ్యోతి, ఎంతో దైవభక్తి కలిగిన రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం లో తొలుత కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల సంక్షేమం కోసం ఆశ్రమానికి అమడగూరు గ్రామ పంచాయతీ పుట్లవాండ్లపల్లి గ్రామ ప్రజలు, వాల్మీకి యువజన నాయకులు ఆధ్వర్యంలో ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో భారీ కేక్ కట్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమానికి బియ్యం ప్యాకెట్ తో పాటు,నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆశ్రమ నిర్వాహకులు అరుణ జ్యోతి మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న కదిరి పట్టణానికి చెందిన రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు పేదల మనిషి, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి బంగారు కృష్ణ మూర్తి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి గతంలో ఎంతో సహాయ సహకారాలు బంగారు కృష్ణమూర్తి , కుటుంబ సభ్యులు ఎంతో సహాయ సహకారాలు అందించాలని ఆమె తెలిపారు. అంతేకాకుండా ఆశ్రమానికి వృద్ధుల సంక్షేమం కోసం ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం యువజన నాయకులు సోమశేఖర, జి ఆంజనేయులు, ఎం కేశవ, ఏం జయచంద్ర, పేరావాండ్లపల్లి ఆంజనేయులు, ఏం అశోక్, పి,సురేందర్, పి జయరాం గ్రామస్తులతో పాటు మండలంలోని వాల్మీకిలు వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో దారుణ హత్యకు గురైన గిరిజన విద్యార్థిని ఎరుకల తన్మయి హత్య కేసులో బాధిత కుటుంబ సభ్యులకు వెంటనే ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ను జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న ,సాకే చిరంజీవి , అమ్మాయి తల్లిదండ్రులు సాకే సుంకన్న , గుజ్జల నాగన్న , ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి ఎక్స్గ్రేషియా, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగము ఇంటి స్థలము మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## పింఛన్లు పంపిణీ

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని 31 వార్డు నందు మంగళవారం ఆ వార్డు తెలుగుదేశం నాయకులు అహ్మద్ వలి పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మొదటి నెలలోనే వృద్ధులకు ఇచ్చిన హామీ మేరకు రూ.4 వేలు పింఛన్ అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, పేదల అభ్యున్నతికై నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథ కాలు వర్తింప చేయడానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిరంతరం పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్దాం : ఎమ్మెల్యే

### – నేడు కసముద్రం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంలో చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి టీడీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఐటిఐ కళాశాలలో మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ కన్వీనర్లు ,క్లస్టర్ ,యూనిట్ ఇన్ ఛార్జ్ లు ,గ్రామ కమిటీ , బూత్ కమిటీ , సాధికారత కమిటీ సభ్యులు ,అనుబంధ సంఘాల కమిటీ సభ్యుల తో ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం 2 నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలోని కొండక మార్ల పంచాయతీలోని గంగిరెడ్డిపల్లి, బీసీ కాలనీలో ఓడిచెరువు ఎస్సీ కాలనీలో గాజు కుంటపల్లి ,మిట్టపల్లి పంచాయతీల్లో ఎమ్మె ల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఓడి చెరువు లో ఇటీవల మృతి చెందిన చాకలి ఆదినారాయణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యాన్ని కల్పించి అన్ని విధాలుగా అండగా ఉంటామని కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అక్కడి నుంచి మల్లాపల్లి లో వాల్మీకి మహర్షి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే స్టార్ డీలర్ ఓబుల్ రెడ్డి చౌక ధాన్యపు డిపో ద్వారా వృద్ధులకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా, అంజనప్ప ,పీట్ల సుధాకర్, నిజాం, రాజారెడ్డి, శివారెడ్డి , జాకీర్ , ఆంజనేయులు ,జయచంద్ర రెడ్డి , గంగాధర్ ,సురేష్ , కొండేటి ఈశ్వర్ ,బాలకృష్ణారెడ్డి , మండల కన్వీనర్లు గోపాల్ రెడ్డి , మైల్ శివ శంకర్ , సలాం ఖాన్ , రాజారెడ్డి ,ట్రైనర్లు మంజు, వెంకట రమణ, లక్ష్మీనారాయణ రెడ్డి , సోము, మేకల ఈశ్వర్ , సాంబశివ రెడ్డి ,జౌళి బాబా , అంజినప్ప, షాను, నాగేంద్ర , నాగమణి , చంద్ర, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తల్లి బిడ్డకు సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లికి సకాలంలో పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఎంపీపీ ఏవి రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పుట్టపర్తి ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపి జయంతి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల ప్రాజెక్ట్ స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా ఎం పీ పీ ఏ వి రమణ రెడ్డి ఎంపీడీఓ, నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం పీ పీ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు గ్రామం లో ప్రతి ఒక్క, పిల్లలను, తల్లులను పర్యవేక్షించి పోషకాహారలోపం, లేకుండా చూడాలని అనిమియా , బాల్యవివాహాలు, లైంగిక నేరాలు లాంటివి లేకుండా చేయాలని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసినట్లు అయితే అందరికి మంచి జరుగుతుందని, పుట్టిన ప్రతి బిడ్డ కి ఆధార్ తీయించేలాగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. సీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం పనివేళలు పాటించాలని, కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతినెలా 5 వ తేదీ లోపు



0-6 సంవత్సరాల పిల్లలకు బరువులు, ఎత్తులు కరెక్ట్ గా తీయాలని, పోషకాహారాలోపం వున్న పిల్లల ను గుర్తించి వారి తల్లిదండ్రులకి అవగాహన కల్పించి పిల్లలను పోషకాహారాలోపం నుండి సాధారణ స్థాయికి తీసుకుని రావాలని తెలిపారు. ఈ సమావేశం లో పుట్టపర్తి సూపరవైజర్ సుజాత, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల సూపరవైజర్లు పుష్పావతి, రజిత, భారతి, ప్రాజెక్టు స్థాయి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రన్న సుపరిపాలనపై ప్రజలకు వివరిద్దాం..

### ఎమ్మెల్యే పల్లె సింధూర ...



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలో బుధవారం నుంచి నిర్వహిం చే సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కార్యకర్తలతో మంగళ వారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు దేశానికి ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ గా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని అలాంటి పరిస్థితులు మళ్లీ రాష్ట్రంలో రాకూడదని కోరుకొంటున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాదిలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలతో పాటు టీడీపీ బూత్ కమిటీ ,గ్రామ కమిటీ,సాధికారిక కమిటీ సభ్యులపై ఉందన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి చేసిన పనులను వివరిద్దామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. నియోజకవర్గంలో సుమారు 18 కోట్లతో గుంతలు లేని రోడ్లను చేపట్టామని తెలిపారు. ఎలాంటి వర్గ విభేదాలకు తావులేదన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే కుటుంబ సభ్యుల మాదిరిగా కలిసిమెలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని కార్యకర్తలకు సూచించారు. భవిష్యత్తులో జరిగే అభివృద్ధి పనులను ఆయా గ్రామాల్లో కార్యకర్తలతో చర్చించి వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి కార్యకర్తలను ఆదుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈరోజు నుంచి ఆగస్టు రెండు వరకు వారి గ్రామాల్లో ప్రభుత్వం చేసిన సుపరిపాలన లో తొలి అడుగు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికి తీసుకెళదామని పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## హీరేహాళ్ మండల క్లస్టర్ ఇంచార్జిగా ఎంపీటీసీ తలారి గంగాధర్ ఎంపిక



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మురడి తెదేపా ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ను హీరేహాళ్ మండల క్లస్టర్ ఇంచార్జిగా మంగళవారం పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గంగాధర్ మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం ఉంచి క్లస్టర్ ఇంచార్జిగా ఇచ్చిన నేపథ్యంలో తన వంతు పార్టీ బలోపితానికే కృషి చేస్తానని గంగాధర్ అన్నారు. రెండుసార్లు ఎంపీటీసీ సభ్యుడుగా కొనసాగుతున్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన తలారి గంగాధర్ పార్టీలో క్రియాశీలకంగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నారు. ఈ క్రమంలోని పార్టీ అధిష్టానం గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చారు. ఈ సందర్భంగా తన ఎంపికకు సహకరించిన రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు..

## క్షయ వ్యాధిపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో క్షయ వ్యాధిపై డిటిసి సూపర్వైజర్ హబీబ్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు నిర్వహిస్తారని, వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది ఈ కార్యక్రమములో డాక్టర్ సత్యవతి, రంగమ్మ వైద్య సిబ్బంది సబిహా సంధ్య ఆశ వర్కర్లు లీలావతి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు ముస్లింలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని వైసిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకె హబీబుల్లా మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పండుగలకు తోఫా లేదు, హజ్ యాత్ర కు ఇస్తామన్న లక్ష లేదు, దులహన్ లకు పెండ్లికి లక్ష లేదని,50 సంవత్సరాలకే పింఛను, ఇస్లామిక్ బ్యాంక్ లేదు, ఇలా చెప్పుకొంటూ పోతే ఇంకా చాలా హామీలు ఉన్నాయ న్నారు. కూటమి నాయకులు ఎన్నికల్లో తమ ప్రభుత్వం గెలిచిన వెంటనే మైనార్టీ సోదరులకు పండుగ తోఫాలు ఇస్తామన్న హామీ పవిత్ర పండుగలు వచ్చినా ఇవ్వలేదన్నారు. అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు ఆస్తులను తిరిగి తెస్తామని, రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ భూములను రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. రాబోయే నెల రోజులు తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెల్లి గడచిన ఒక్క సంవత్సరం తమ ప్రభుత్వ పని తీరు తెలియ జేసే తరుణంలో మైనార్టీల ఇండ్లకు వెళ్లిన సమయంలో నైనా ఎన్నికలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కష్ట కాలంలో ఆపద్బంధులా టీడీపీ సభ్యత్వం

### –రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త అరుణమ్మ కు రూ.5 లక్షల ప్రమాద బీమా

### – రాప్తాడు ఎమ్మెల్యే పార్టీల సునీతమ్మ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కష్ట కాలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అన్నది ఆపద్బంధులా ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన ఆదినారాయణ భార్య అరుణమ్మ మే 6న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కూడేరు - సింగంపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మరణించారు. అయితే ఆమెకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా కింద రూ. 5లక్షలు మంజూరైంది. అది అరుణమ్మ కుమార్తె స్వాతి పేరుతో డిపాజిట్ చేశారు. ఈనేపథ్యంలో అరుణమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖం, కష్టంలో ఉన్న ఆ కుటుంబానికి ఈ 5లక్షల పరిహారం అందిందని ఎమ్మెల్యేకు తెలిపారు.



# రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ.4వేలు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే!

### – బుక్కచర్ల గ్రామంలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు మేజర్ న్యూస్: గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన తేడాను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ.. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. రూ.15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి ఆయన్న పరామర్శించి.. పింఛన్ అందజేశారు.అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా.. అది మార్చడానికి అనుమతులు, అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెండు వందలు ఉన్న పింఛన్ ను నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 5వేలు మాత్రమే ఇచ్చే వారని.. దానిని 15వేలు చేశారన్నారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గం లోనే 46వేల 628మందికి ప్రతి నెల 21కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే తల్లికి వందనం కింద 40కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశారన్నారు. పిల్లలకు 5కోట్లరూపాయల విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశామన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారని.. వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. మనం చేస్తున్న ఈ మంచి ప్రతి కార్యకర్త, బూత్ ఇన్ ఛార్జి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మనం ఏం చేశాం.. రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నాము, ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా వంటి అన్ని అంశాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు టీడీపీ హయాంలో వచ్చిన జాకీ పరిశ్రమను తోపు సోదరులు కమీషన్ల కోసం బెదిరించి వెళ్లగొట్టారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాకీ స్థానంలో రేమండ్ ను తీసుకొచ్చామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్ , తాసిల్దార్ విజయకుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి , మండల కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ,సీనియర్ నాయకులు గోపాల్, గంగలకుంట రమణ , ఎంఈఓ మల్లికార్జున మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణ ,ఎంపీటీసీ జాఫర్ , చెన్నయ్య ,గోపాల్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి

### – నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం

### – సుపరిపాలనలో తొలి అడుగు శిక్షణ కార్యక్రమం

### – హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర,,మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని మధుగిరి ప్రధాన రహదారి వద్ద ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్, కోక్లస్టర్, యూనిట్, కో యూనిట్, బూత్, కో బూత్, ఇన్చార్జిలు, మండల నాయకులు అందరూ కలిసి, గ్రామములో మరియు వార్డులలో ప్రతిరోజు 50 ఇళ్లను సందర్శించి కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని వారు నాయకులకు సూచించారు.కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్న విషయం జీర్ణించుకోలేక వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని వారు తెలిపారు. గత వైసిపి హయాంలో మాజీ ఎమ్మెల్యే గతంలో అనేక అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్నారు. సొంత పార్టీ నాయకుల వద్ద అక్రమంగా వసూలు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే కి దక్కుతుందన్నారు. గతంలో , అంగన్వాడి, స్టోర్ డీలర్, ఫీల్డ్ అసిస్టెంట్, అని మేటర్, వంటి ఉద్యోగాలు అదేవిధంగా వాలంటీర్ వంటి చిన్న ఉద్యోగానికి కూడా డబ్బులు వసూలు చేయడం దారుణమన్నారు.వైకాపా నాయకులు తమకున్న పదవులు పోతాయని అభద్రత భావంతో కూటమి ప్రభుత్వంపై అదేవిధంగా మాపై విమర్శించడం సరికాదన్నారు.

సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో అనేక కార్యక్రమాలు నెరవేర్చి అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా.తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం ద్వారా అర్హులకు ఏటామూడు సిలిండర్ లో ఉచితం, యువతకు ఉద్యోగాలు 16347 పోస్టులతో డీఎస్సీ, పోలీస్ శాఖలో 8.5 లక్షల ఉద్యోగాల కల్పన, ఒప్పందాలు మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం ,అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ,రైతు సంక్షేమం కేంద్రంతో పాటే రాష్ట్ర నిధులను జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించడం, ఎస్సీ వర్గీకరణ ,వంటి అనేక కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు, పౌరులకు వివరించి చెప్పే బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.

అనంతరం సాక్షి పత్రికలో తప్పుడు వార్తలు ప్రచురిస్తే ఉపేక్షించబోమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైకాపా నాయకులు చేసిన అరాచకాలను ఎక్కడికక్కడ ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాన్ని వివరించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, కౌన్సిలర్లు క్లస్టర్, ఇంచార్జ్ లు, యూనిట్, బూత్ కన్వీనర్లు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పాత మసీదు వద్ద రెండు చోట వెలసిన పీర్ల దేవుళ్లను మొహరం పండుగ సందర్భంగా పట్టణంలోని దొడ్డకేరి ముస్లిమ్స్ వీధిలో ముస్లిం సోదరులు మరియు మండల కేంద్రంలోని గొల్ల హట్టి యాదవ చిత్తన్న తోటి సన్నిహితులతో కలిసి పీర్లను తీసుకొని అక్కడి నుంచి మేళ తాళాలతో గుడి వరకు ఊరేగింపుగా గుడికి చేర్చారు. ఈ సందర్భంగా పీర్లకు భక్తులు భక్తి శ్రద్ధతో చక్కెర, పప్పులు తదితర వాటిని పెట్టి చదివింపులు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాదికాలం నుంచి హిందూ ముస్లిం కలిసి పీర్ల చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో రహమతుల్లా, చాంద్ పాషా, చంద్రశేఖర్ యాదవ్, గాదిరప్ప, ఓబులరాజు, శివన్న తదితర భక్తాదులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆత్మీయ పలకరింపు



మడకశిర మేజర్ న్యూస్: తాడేపల్లి వైఎస్ఆర్పీపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని నియోజకవర్గ వైయస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షులు కురుబ శేషాద్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి శేషాద్రిని ఆత్మీయంగా పలకరించారు. అనంతరం నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని, నాయకులని కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని పటిష్టంగా తయారు చేయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయనకు సూచించారు. ఈ సందర్భంగా శేషాద్రి నియోజకవర్గంలో వైఎస్ఆర్పీపి నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే పలు అంశాల పైన వారు చర్చించారు.

## భూమానంద ఆశ్రమంలో ఘనంగా 12వ వార్షికోత్సవం

### - హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న భూమానంద ఆశ్రమంలో మంగళవారం ఆశ్రమ వ్యవస్థాపకులు వాస్తు పండిట్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో ఆశ్రమ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుతగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండు తిప్పేస్వామికి ధనుంజయ స్వామి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ప్రముఖ వాస్తు పండిత్ ధనుంజయ స్వామికి ఇటీవలే డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

## ప్రమాదవశాత్తు తెదేపా నాయకుడు మృతి

### - 5 లక్షల రూపాయల చెక్కును అందచేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని వైబిహల్లి పంచాయతీ బుడ్డయ్య పాలెం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు వెంకటేష్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతిచెందిన వెంకటేష్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం తో తెదేపా కార్యాలయం నుంచి వచ్చిన ఐదు లక్షల రూపాయల చెక్కును స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు వారు అందజేశారు. . ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు కు, యువ నాయకులు నారా లోకేష్ కు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు వెంకటేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పొగాకు వినియోగ వ్యతిరేక సంతకాల సేకరణ

### - పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన డియంహెచ్ఓ డా.ఈబి దేవి



**అనంతపురం మేజర్ న్యూస్ :** జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నిర్వహించారు.

జులై 1 వ తేదీ నుండి జూలై 21 వరకు పొగాకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన కల్పించబడునని ఈ సందర్భంగా తెలిపారు సిగరెట్టు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలని పొగాకు మరియు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానిక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారం దరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మరియు మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుంద న్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాల లో సిగరెట్ ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి లిడాక్టర్.జి. నారాయ ణస్వామిలి మాట్లాడుతూ, పొగాకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహ న కల్పిస్తూ విద్యార్థుల చేత 21 రోజులు ప్రచారం నిర్వహించి సంతకాలు సేకరించవలెను , మండల విద్యాధికారులు బాధ్యత వహించవలెను అని తెలియజేశారు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారు అలాగే బహిరంగ ధూమపానము చేసిన ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మరియు జరిమానారూ:200 కూడా విధించడం జరుగుతుంది పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ ధూమపానం ప్యాసివ్ స్మోకింగ్ వలన వల్ల గర్భవతులైన మహిళలు ఆరోగ్యవంతమైన సంతానాన్ని పొందలేరని తెలియజేశారు, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగం నుండి రక్షించాలని అది అందరి బాధ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్,పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది త్యాగ రాజు, గంగాధర్ , జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు ప్రేమ్,కిషోర్, శశి, మౌనిక పాల్గొన్నారు.

# తహసీల్దార్ కరుణాకర్ సేవలు అమోఘం

### - కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని రెవిన్యూ కార్యాలయం వద్ద మంగళవారం తహసీల్దార్ కరుణాకర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తహసిల్దార్ కరుణాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాసిల్దార్ గా విధులు నిర్వహించిన కరుణాకర్ ప్రజలకు చేసిన సేవలు అమోఘమన్నారు. తన వద్దకు వచ్చిన రెవిన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజల మన్నన పొందిన వ్యక్తిగా ఆయన నిలిచారన్నారు.. . ఈకార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్, కిసాన్ మోర్చా అసెంబ్లీ గ్రామ కమిటీల ఇన్చార్జ్ మెళ వాయి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.ఎల్ లంకప్ప, నారాయణప్ప, మఠం లక్ష్మీనారాయణ, నరసింహప్ప, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 4న జాబ్ మేళా

### - జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన హిందూపురం మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్

హిందూపురం మేజర్ న్యూస్:- ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూలై 4 వ తేదీన నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఇ. రమేష్ కుమార్ నిరుద్యోగ యువతీ యువకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా పోస్టర్ ను ఆయన విడుదల చేస్తూ, అర్హత కలిగిన యువతీయువకులు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. జూలై 4 వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు జాబ్ మేళా నిర్వహించ బడుతుందని, దాదాపు 15 కంపెనీలకు సంబంధించిన హెచ్.ఆర్. లు కళాశాలకు విచ్చేసి, అర్హులైన యువతీ యువకులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.ప్రగతి తెలిపారు. మెగా జాబ్ మేళాలో 24/7 జాబ్స్ , టెక్ మహేంద్ర, హ్యుందాయ్ మోబిస్, టాటా ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ హెయిర్, ఎల్ఎంఎస్ కార్పొరేట్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ సిటీ ప్రైవేట్ లిమిటెడ్, డిస్టిల్, గ్రోవ్ ఎం ఎన్ సి, ఎస్ ఐ ఎస్ లిమిటెడ్, కె ఐ ఎం ఎల్, అపోలో ఫార్మసీ లాంటి బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీయువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఏనీ డిగ్రీ , ఏనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 40 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, కౌన్సిలర్ సతీష్, కళాశాల ప్లేస్ మెంట్ అధికారి డా. రవి నాయక్, అధ్యాపకులు ఎల్.ఆర్.రమేష్, పార్వతి, ప్రకాష్ రావు, అశ్వర్థప్ప, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న తెదేపాశ్రేణులు

అమరాపురం మేజర్ న్యూస్ జులై 01: మండల సరిహద్దుకు ఆనుకొని ఉన్న పావగడ తాలూకా నిడగల్లు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి కే నరసింహమూర్తి మరియు మాజీ మండల కన్వీనర్ గణేష్ తోటి సన్నిహితులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ స్థానిక పంచాయతీ కార్యాలయం ముంబాగాన ఉన్న మహిళా సంఘ సభ్యుల భవనం పై గత ఏడు సంవత్సరాల నుండి కోర్టులో ఉండగా ఆ విషయంపై కోర్టు కేసు గెలిచి ఆ కమ్యూనిటీ భవనమును మహిళా సంఘ సభ్యులకు చెందే దిశగా కోర్టు ఆదేశాలు రావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, మంజునాథ్ యాదవ్, నిరంజన్, మంజునాథ్,జోగేంద్ర యాదవ్, రాఘవేంద్ర, వీరాపురం కృష్ణమూర్తి, ధనంజయ, నాగరాజప్ప, గురు సిద్దప్ప పాల్గొన్నారు.

## ఫించన్ల పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామ పంచాయతీ లో నిర్వహించిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, సర్పంచ్ దేగల లలితమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలవారక ముందే కోడి కూయక ముందే అర్హులైన ప్రతి ఒక్కరి గడప వద్దకే వెళ్ళి ఫించన్లు అందించడం రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు, నవీన్,టిడిపి నాయకులు దేగల నారాయణస్వామి,దేగల శ్రీనివాసులు ,గొంగటి ఓబుళపతి, మల్లికార్జున, ఓబులేసు,ఆచారి, వడ్డే రామాంజి,కిరణ్ ,బాలిరెడ్డి. దేగల మల్లికార్జున పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం : ఎంపీపీ ఈరన్న



అమరాపురం మేజర్ న్యూస్ జులై 01: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ధియోనా నాయక్ పదవీ విరమణ పొందారు. ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో పనిచేసి చిట్ట చివరిసారిగా మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి దాదాపుగా 6 సంవత్సర కాలం పాటు విధులు నిర్వహించడం దియోనా నాయక్ మాట్లాడుతూ 39 సంవత్సర కాలం పాటు సర్వీస్ లో అనేక ప్రాంతాల్లో పని చేసినాను. కానీ ఎన్నో బాధలు, ఒడిదుడుకుల విధులు నిర్వహించానని భావోద్వేగానికి లోనయ్యాను. కుటుంబ సభ్యుల సమక్షంలో అధికారులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, పరిపాలన అధికారి ఆరాధ్య, ఏపీవో శివన్న, జేఈ జగదీష్, కుటుంబ సభ్యులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7న ఈదమూడి ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు తరలిరండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 7న ప్రకాశం జిల్లా ఈదముడిలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవము, ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధించుకున్న చరిత్రక విజయం నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 11 గంటల కు ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాన్ని ఒంగోలు ఈదముడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మొదలైగ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు, ప్రధాన కార్యదర్శి కృపాకర్, పేరు పోగు వెంకటేశ్వరరావు వివిధ మాదిగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఉద్యమ కార్యకర్తలు నాయకులు అభిమానులు వివిధ మాదిగ కుల సంఘాలు విజయోత్సవ ర్యాలీ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎల్ఆర్జి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం

### – వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వర్తించాలి – ప్రిన్సిపాల్ ఫాదర్ బొంతు ప్రసాద్




రాప్తాడు మేజర్ న్యూస్ : వైద్య వృత్తిని వైద్యులు సేవా భవంతో నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎల్ ఆర్ జి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ బొంతు ప్రసాద్ అన్నారు .మంగళవారం మండల పరిధిలోని ప్రసన్న పల్లి పంచాయతీలో ఉన్న ఎల్ ఆర్ జి ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య వృత్తిలో స్థిరపడిన ఎల్ ఆర్ జి పాఠశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్ మాట్లాడుతూ వైద్యులుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువుల అభ్యసించాలని విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవాటు చేసుకుని సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే సేవలు అందించాలని సూచించారు అనంతరం పూర్వ విద్యార్థులు వైద్యులు మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో ఎల్ ఆర్ జి పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించరని వాటి ప్రమాణాలతోనే నేడు ఉన్నత శిఖరాలను చేరుకోగలిగామని వైద్యులు తెలిపారు అనంతరం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్య వృత్తిలో ఉన్న పూర్వ విద్యార్థులను ఘనంగా ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్ సన్మానించారు . ఈ కార్యక్రమం లో వైద్యులు సుదర్శన్ ,ఈశ్వర్ ,శ్రీధర్ ,శాంతి ,సందీప్ బద్రీనాథ్ ప్రణీత్ , రంజిత్, శ్రీహర్ష ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలి..

### – సంక్షేమశాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సత్ఫలితాలతో నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సీ, ఎస్టీ, బి సి,మైనార్టీ సైనిక సంక్షేమం ,మెప్మా శాఖ అధికారులతో ఆయా శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పనితీరుపై ప్రతి నెల వారిగా జరిగే సమావేశం ను నిర్వహించి అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్య సాధనలో భాగంగా 100% ప్రగతిని సాధించాలని అర్హులందరికీ ఆయా శాఖల ద్వారా లబ్ది చేకూరే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మెప్మా ద్వారా స్వయం సహాయక సభ్యులకు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. మెప్మా పనితీరు లక్ష్యాలను ఇంకాబాగా మెరుగుపరుచుకోవాలని తెలిపారు. శిల్పారామంలో ప్రజలు ఎక్కువగా సందర్శిస్తున్నందున ఖాళీగా ఉన్న స్టాల్లల్లో మెప్మా స్వయం సహాయక బృందాలలోని మహిళలను ప్రోత్సహించే దిశగా యూనిట్లను ఏర్పాటు చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ నిర్వహణ దీనికి సంబంధించిన పర్యవేక్షణ తదితర అంశాలపై ఆ శాఖ అధికారుల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ భవన్ పక్కనే ఉన్న స్థలం సమస్య గురించి స్థానిక తహసిల్దార్ తో కలిసి వాస్తవ స్థితిగతులపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో లబ్దిదారులకు ఏవైనా ఆయా శాఖల ద్వారా ఆస్తుల పంపిణీ ఉన్నట్లయితే ఆరోజున జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో లబ్దిదారులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ , బిసి, మైనార్టీ హాస్టల్లో ఆయా శాఖ అధికారులు కచ్చితంగా తనిఖీ చేసి వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ ద్వారా 35 మంది దాకా మాజీ సైనికులు భూమి కోసం దరఖాస్తు చేసుకోగా ఈ విషయంపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గుంతకల్లు జరిగిన పిజి ఆర్ఎస్ కార్యక్రమంలో మాజీ సైనిక కుటుంబం గత 15 సంవత్సర కాలంగా చుక్కల భూమి సమస్య పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలను ఈ ఫైలింగ్ ద్వారా తనకు సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వికలాంగులకు సంబంధించి ఆయా శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలపై నివేదించాలన్నారు. హిజ్రాలకు గుర్తింపు కార్డు మంజూరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో తనకు హిజ్రాల ఆగడాలపై పలు ఫిర్యాదులు వచ్చాయని వాటిని అరికట్టే క్రమంలో జిల్లా ఎస్పీకి వికలాంగుల శాఖ అధికారి ద్వారా ప్రత్యేక లేఖను సమర్పించి ఆగడాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉన్న పావుల నెలసరి బాడుగ చెల్లింపు విషయమై నివేదిక సమర్పించాలని పావుల బాడుగులను సక్రమంగా చెల్లించని వారిపై తొలగింపు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా అమల వుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్కాలర్షిప్పులు, ప్రభుత్వ ఖాజీల రెన్యువల్స్, మసీదుఇమామ్ , మౌజనులు పాస్టర్ల వేతనాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రానున్న సమావేశంలో పూర్తిస్థాయిలో లక్ష్యసాధన నివేదికలతో హాజరుకావాలని సంక్షేమ శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రజలకు ఆయా శాఖల ద్వారా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్రమణ్యం, వికలాంగుల శాఖ అధికారి అర్చన, మైనార్టీ కార్పొరేషన్ శాఖ అధికారి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ..



కదిరి టౌన్ , మేజర్ న్యూస్ : పట్టణంలోని 20వ వార్డు నందు మంగళవారం అవార్డు టిడిపి నాయకులు సోలంకి హనుమంత రావు వార్డులోని పింఛన్దారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచి వాలయ ఉద్యోగులతో కలిసి పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ. 4 వేలు పింఛన్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీని లబ్దిదా రులకు వారి ఇల్లు వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లు కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందాలన్న ఆశయంతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. వార్డు లబ్దిదారుల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే కందికుం ట వెంకటప్రసాద్ కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు.



## ఉపాధి పనులను సద్వినియం చేసుకోండి

### – కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి

కూడేరు మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకం కింద కూడేరు గ్రామము లో చెక్ డాం లోని పూడికతీత పనుల ను మంగళవారం టుడే ఎంపీడీవోకుల్లా యి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలు ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకం కింద లభ్యమయ్యే వంద రోజులు సద్వినియోగం చేసుకొనవలసినదిగా తెలిపారు. ప్రతి కూలికి రోజుకు 300 కూలీ పడేటట్లు పని ప్రదేశంలో పని చేయవలసినదిగా తెలిపారు మండలము నందలి కూలీలు ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ చేసి డబ్బులను ఆదాసేసుకొనవలసి నదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీడీవో పి కుల్లాయి స్వామి ఏపీఓ ఎం పోలేరయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకారు ఉపాధి హామీ లేబరు పాల్గొనడం జరిగినది

## శ్రీ దుర్గాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన అతి పురాతనమైన శ్రీ దుర్గాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిపై శింగనమల మండల స్వామి వారి భక్తాదుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్ బండారు లీలావతి ఆదేశాల మేరకు ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. గత కమిటీ ఆలయ అభివృద్ధిని మరిచిపోయిందని తెలియజేశారు.గతంలో ఉన్న దేవుడి వస్తువులను, ఆలయ లావాదేవీలను తెలపాలని డిమాండ్ చేయడం జరిగింది .పాత కమిటీ నుండి స్వాధీనం చేసుకున్న శ్రీదుర్గమ్మ తల్లి అలంకరణ వస్తువులు,ఆంజనేయ స్వామి అలంకరణ వస్తువులు పూర్తిస్థాయిలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నూతన కమిటీకి అప్పగించాలని వారు తెలియజేశారు.అనంతరం వారు శింగనమల సీఐ కౌలుట్లయ్య,తహశీల్దార్ శేషారెడ్డి లకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ,చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,సీనియర్ నాయకులు సీ.వెంకటేష్ ,మాసుల చంద్రమోహన్ ,మిట్టా పవన్ ,కాయల రమణ యాదవ్ ,జడేజా,అనిల్ కుమార్ యాదవ్ ,శంకర్ నారాయణ,వడ్డే అంజి,ఫకృద్దీన్ ,డాల్ వీరా,కాయల మహేష్ యాదవ్ ,సురేష్ యాదవ్ ,శివపురం ఏర్రిస్వామి, డీలర్లు శివ,మసూద్ వలి,సత్తిబాబు మరియు శంకర్ గౌడ్ ,మాసుల ప్రకాష్ ,శీనా,బోయ సుధాకర్ ,మెండమ్ రమేష్ యాదవ్ ,కాయల మనోజ్ యాదవ్ ,శివ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంజీవ పుట్టినరోజు వేడుకలు

గుమ్మగట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సమక్షంలో గుమ్మగట్ట మండలం బెలోడు గ్రామం మాజీ సర్పంచ్ తనయుడు టిడిపి యువ నాయకుడు సంజీవ మంగళవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి , శాలవాలు, బొకేలు అందజేస్తూ సంజీవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలుగజేస్తూ మీ కుటుంబానికి అండగా ఉండాలని కోరుకుంటున్నామని వారు దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న, మండల కన్వీనర్ గిరిమలప్ప, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దిన్టి దానవేంద్ర, వీరాపురం సర్పంచ్ నాగరాజు, టిడిపి కార్యకర్తలు యువకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు







# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెట్టు జన్మదిన వేడుకలు

### – నాగలాపురం, హీరేహాళ్ లో కేక్ కట్ చేసిన అభిమానులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండలంలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నాగలాపురం అంజిరెడ్డి ఆధ్వర్యంలో, హీరేహాళ్ లో సీనియర్ నాయకులు రామ్ తుల్లా, సింగడి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

తన అభిమాన నాయకుడు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తమ గ్రామాల్లో కేకు కోసి పుట్టినరోజులు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు రామ్ తుల్లా, సింగడి జగదీష్, బూత్ కమిటీ అధ్యక్షుడు తొండా వెంకటేశు లు, వాణిజ్య విభాగ, సింగడి మంజునాథ్, కరిడి మల్లికార్జున, వన్నూరు స్వామి, వాణిజ్య విభాగ అధ్యక్షులు కురుబ ఆనంద్,, రమేష్, రామాంజనేయులు, పాండు, మల్లేష్, రామాంజనేయులు, నాగరాజు, దేవరాజు, ఎస్ అతవుల్లా, కోమరి అశోక్, ఉమేష్, మురళి, పాల్తూరు లోకేష్ పాల్గొన్నారు.

# బలిజ కాపు తెలగ ఒంటరి కులాలకు బిసి రిజర్వేషన్లు కల్పించాలి..

### – పేరూరు శ్రీనివాసులు, కాశెట్టి సంజీవ రాయుడు, గ్రంధే దివాకర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బలిజ కాపు తెలగ ఒంటరి కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ కుల సీనియర్ నాయకులు జనసేన పార్టీ నాయకులు పేరూరు శ్రీనివాసులు, జనసేన జిల్లా నాయకులు కాశెట్టి సంజీవ రాయుడు, జనసేన నగర ఉపాధ్యక్షులు గ్రందే దివాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కేంద్ర ప్రభుత్వము ఈ. డబ్ల్యూ. ఎస్( ఎకనామికల్ వీకర్ సెక్షన్) పేరుతో పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించడం జరిగిందన్నారు. అయితే 2019 వ సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు 5 శాతం ప్రత్యేకంగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించింది. ఈలోగా 2019 ఎన్నికల్లో వైయస్సార్సీపి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలు కాదని తొలగించడం చాలా బాధాకరం అన్నారు. దశాబ్దాలుగా బలిజ కాపు, తెలగ, ఒంటరి కులాలు ఎన్ని ఉద్యమాలు చేసినా బీసీ రిజర్వేషన్లు రాజకీయ చట్రంలో నలిగిపోతూ తరాలుగా ప్రభుత్వము నుండి జనాభా దామాషాగా రావలసిన ప్రయోజనాలు పొందలేక తీవ్రంగా నష్టపోతున్నాము. 2024 ఎన్నికలకు ముందు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పిలుపునివ్వడం తదుపరి 2024



సాధారణ ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని పిలుపుతో రాష్ట్రంలోని బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలు ఏకమై కూటమి ప్రభుత్వ గెలుపుకు ఏకపక్షంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు పునరుద్ధరించి 30/ 1994 జీవో ప్రకారం బీసీ రిజర్వేషన్లు కల్పించి కాపు కులాల చిరకాల కోరికను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు కొనసాగించేలా ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కమతం వెంకటనారాయణ, పేరూరు మహాలక్ష్మి, శ్రీకాంత్ రామాంజనేయులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన రాయలసీమ కమ్యూనిస్టు నాయకులు

### – సత్కరిస్తున్న రాయలసీమ కమ్యూనిస్టు డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు

గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల గుమ్మగట్ట రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన నూతన తహసీల్దార్ రజక్ వలినీ మర్యాదపూర్వకంగా కలిసిన రాయలసీమ కమ్యూనిస్టు నాయకులు డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు, సయ్యద్ ఫక్రుద్దీన్, నాగరాజు, ఓబులేసు, రామాంజనేయులు, రామచంద్రప్ప, నాయకులు, కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తహసిల్దార్ రజక్ వలి తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ప్రతి అభ్యర్థనను క్షుణ్ణంగా, పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లను పంపిణీ చేసిన కూడేరు ఎంపీడివో..

కూడేరు మేజర్ న్యూస్:- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలము ముద్దులాపురం గ్రామం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంగళవారం కూడే రు ఎంపీడీవో కుల్లాయ్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మండలమునకు 5493 పెన్షన్లు మంజూరు కాబడినవి ఈ పెన్షన్ల విలువ రెండు కోట్ల 41 లక్షల 63000 ఇందులో 5260 పెన్షన్లు పంపిణీ 96% పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది అని తెలిపారు. అదే మాదిరి ముద్దులాపురం గ్రామం నందు డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తడి చెత్త పొడి చెత్త క్లాత్ మిత్రులకు వేరువేరుగా ఇవ్వవలసినదిగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి కుల్లాయి స్వామి డిప్యూటీ ఎంపీడీవో శ్రీ రాధాకృష్ణ ఏపీఓఎం పోలేరయ్య పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున పెన్షనర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



## లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా... రైతులు ముందుకు సాగాలి

### రాకెట్ల, ఇంద్రావతి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వినియోగించకుండా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా సాగు పద్ధతులు అనుసరించాలని ఏడిఏ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల, ఇంద్రావతి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పొలాల్లో రైతులు సాగుచేసిన వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. వేరుశనగ పంట 30 రోజుల కాలవ్యవధిలో ఉందని, పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేరుశనగను కందిని అంతర పంటగా 16 చాళ్లకు ఒకటి చొప్పున వేయాలని తెలిపారు. కంది పంట చుట్టూ వేలుపల రెండు వరుసలు చొప్పున జొన్న, మొక్కజొన్న, సజ్జ పంటలు సాగు చేస్తే, రసం పీల్చే పురుగులైన పచ్చ దోమ, తెల్ల దోమ, కీటకాలను నివారించడం సులువుగా ఉంటుందని చెప్పారు. విత్తనం మోతాదు తగ్గించాలని, ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేస్తే మేలని గుర్తు చేశారు. వేరుశనగ లో మచ్చ తెగులు నివారణకు కాంటాక్ట్ ప్లస్ అనే మందును 2 ఎం. ఎల్ / 1 లీటరు చొప్పున పిచికారి చేయాలని అవగాహన కల్పించారు, రాయితీ వ్యవసాయ పనిముట్లు, అన్నదాత సుఖీభవ పథకం పట్ల రైతులకు వివరించారు. వేరుశనగ, పత్తి, ఆముదం పంటలకు బీమా సౌకర్యం ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శిరీష, ఏ ఈ ఓ వెంకటరమణ, ఎంపీఈవో రామ్మూర్తి, గ్రామ రైతులు ఎన్ రామ్మోహన్, తమ్మినేని సిసింద్రీ, ఎం నరేంద్ర, ఎం ప్రసాద్, సుదర్శన్, ఆదినారాయణ, రామాంజి నాయక్, ఆనంద నాయక్, ఉజ్జినప్ప, వెంకటేశులు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవళ్ల మురళి జన్మదిన వేడుకలు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన స్వగృహంలో వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వడ్డెర్ల సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై యజమాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేసి మురళికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మురళి అన్న నందమూరి తారక రామారావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో సేవలందిస్తూ.. నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబు వరకు విశ్వాసాన్ని సంపాదించారని పలువురు నాయకులు కొనియాడారు. వడ్డెర్ల జాతి కోసం తుది శ్వాస వరకు పనిచేస్తానని దేవళ్ల మురళి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. కార్యక్రమంలో

టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ దాసరి,శ్రీనివాస్ చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు మారుతి గౌడ్, జే ఎం భాష, ముక్తియార్, మార్కెట్ మహేష్, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు విజయ శ్రీ రాష్ట్రతెలుగు యువత అధికార ప్రతినిధి బంగి నాగ వడ్డెర్ల సంఘం నగర అధ్యక్షుడు దేరంగుల మల్లికార్జున, వడ్డెర సంఘం యువజన జిల్లా అధ్యక్షులు వడ్డీ మంజునాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్ నాయుడు, రవి,సుధాకర్ ఉమామహేశ్వర,సున్నం శ్రీనివాసులు, హనుమంతరావు,రవీంద్ర, రంగా, గుంతకల్లు మునిస్వామి, వడ్డీ ఆది,వడ్డీ రవి,బిజెపి నాయకులు పామిడి కుమార్, కడప దర్బార్ టీచర్ రామ్మోహనం, తెలుగు మహిళ వసుంధర,సింగనమల మాజీ కన్వీనర్ సీతమ్మ దొర, టిడిపి భద్రంపల్లి అధ్యక్షుడు ఉజ్జినప్ప,వడ్డే లక్ష్మన్న,చల్లా రామాంజనేయులు, ఫక్రుద్దీన్, రఫీ,సంజీవులు పలుకులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో

# విస్తృత స్థాయి సమావేశం




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులివెందుల సతీష్ రెడ్డి, అనంతపురం పార్లమెంట్ ఇంచార్జ్ నరేన్ కుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రివర్యులు శైలజనాథ్ హాజరయ్యారు. హాజరైన ముఖ్య అతిథులను గజమాలతో సన్మానించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పెద్దలు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో వై వెంకటరామిరెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో ఉత్సహంగా ఉన్నారనడానికి ఈరోజు నిర్వహించినటువంటి ఈ యొక్క కార్యక్రమమే నిదర్శనమని, రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించే ప్రతి ఒక్క కార్యక్రమం ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని చంద్రబాబు నాయుడు ప్రజలకు లేనిపోని వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారని “మెనీ పోస్ట్ రికాల్ “ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయాలని కొంతమంది నాయకులు నామినేషన్ కూడా వెయ్యినీయమని బెదిరింపులకు దిగుతున్నారని అలాంటి తాటాకు చప్పులకు ఎవరు భయపడరని ప్రతి ఒక్క కార్యకర్తకి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు సంబంధించిన పట్టణ మరియు మండల అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగ సంఘాల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మగ పిల్లవాడే వారసుడు కావాలన్న...

# మూఢనమ్మకాలు విడనాడాలి

### వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు కావాలనే మూఢనమ్మకాలు, అపోహలు విడనాడాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి యు. వెంకటరమణ తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూదగవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు లింగ వివక్ష, లింగ నిష్పత్తి, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా టీనేజ్ గర్భం, కీటక జనిత వ్యాధులపై దిశా నిర్దేశం చేశారు. యు వెంకటరమణ మాట్లాడుతూ మగ పిల్లవాడే వారసుడు కావాలన్నా మూఢనమ్మకాలతో స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడ బిడ్డని తెలిసి వెంటనే అబార్షన్లు చేసి స్త్రీల బ్రూనహత్యలకు పాల్పడుతున్నారని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించినా, ప్రోత్సహించినా అలాంటి వారిపై గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులని గుర్తు చేశారు. సమాజంలో బాల్య వివాహాలు అత్యంత ప్రమాదకరమని, బాల్యవివాహాలతో టీనేజ్ గర్భం పడడంతో పాటు మాతా శిశు మరణాలు సంభవిస్తాయని తెలిపారు. కీటక జనిత వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు దోమల నుంచి వ్యాప్తి చెందుతాయని, దోమల నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, దీంతో దోమల పెరుగుదలను నిర్మూలించవచ్చని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అరుణ కుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, ప్రధానోపాధ్యాయులు కె వి భాస్కర్ రెడ్డి, ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాదరావు, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం షబానా, ఆశ కార్యకర్తలు మల్లమ్మ, లాల్ బి, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో “పొలం పిలుస్తోంది”

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలములో ఉన్న శంకరబండి మరియు కొంగనపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కారక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి డి లీనా వసుంధర మాట్లాడుతూ సబ్సిడి విత్తన వేరుశనగ కాయల పంపిణీ జరుగుతున్నది. కావున కావలసిన రైతులు రైతుసేవ కేంద్రముల నుండి తీసుకోవాలని తెలియచేయడమైనది. అలాగే మొవ్వు కుళ్ళు నివారలోకు ఎకరాకు 400గ్రా మన్కోజేబ్ మందును 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయాలని, తామర పురుగుల వ్యాప్తి అరికట్టడానికి డైమిథోయేట్ 2ఎం ఎల్ / లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, మండలంలో కౌలు సాగు చేయు రైతులు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు లబ్ధి పొందడానికి విఆర్ఓ మరియు విఏఏ లను సంప్రదించి కౌలు కార్డుకు అప్లై చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి డి లీనా వసుంధర, విఏఏ మురళి కృష్ణ, ఏంపిఈఓ లోకేష్ పాల్గొన్నారు.

### అనంతేశ్వర స్వామి దేవాలయంలో

## అమ్మవారికి ప్రత్యేక పూజలు..

### శాకాంబరిగా దర్శనం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం బెంగళూరు రోడ్డు లోని అనంతేశ్వర స్వామి దేవాలయంలో వెలసిన అమ్మవారు మంగళవారం శాఖా ంబరి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పాతూరు అమ్మవారి శాల మహిళా మండలి వారిచే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిగింది. మహిళలు లలిత సహస్రనామ పారాయణం పఠించారు. మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను వితరణ గావించారు. అంతకుముందు ఆర్యవైశ్య మహిళా మండలి వారు అమ్మవారికి చీర సారె సమర్పించారు. శ్రీ సాయి లక్ష్మీనరసింహస్వామి అన్నదాన ట్రస్ట్ వారి సహకారంతో అన్నప్రసాద వితరణ గావించారు. అలాగే అనంతేశ్వర స్వామి వారికి నేరేడు పండ్లతో అర్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్, వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజ్, కార్యదర్శి కలువల మల్లికార్జున, మహేష్ బాబు లక్ష్మీనారాయణ చెన్నకేశవులు భాను విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు....ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఏక్కడి నుండైనా ఏవరైనా ఏటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.శింగనమల మండలం నిదనవాడ సమీపంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా పెన్నానది నుంచి తాడిపత్రి నియోజకవర్గంనకు చెందిన కొందరు అక్రమంగా ఇసుకను హిటాచీలు,టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని నిదనవాడ గ్రామ రైతులు ఎమ్మెల్యే కు తెలియజేశారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రెవెన్యూ అధికారులు,పోలీస్ సిబ్బందికి అక్రమ ఇసుక రవాణాను ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని వాహనాలను అక్కడి నుండి పంపివేయడం జరిగింది. పెన్నా నది నుంచి ఎవరైనా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెన్నా నది పరివాహక ప్రాంతంలో వేలాది మంది రైతులు బోర్లు వేసుకొని పంటలను సాగు చేస్తున్నారని,అక్రమంగా ఇసుకను తరిలిస్తే ఆ రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడతారని తెలాయజేశారు.

## 3న ప్రైవేట్ పాఠశాలల బంద్..

### అపుస్మ రాష్ట్ర కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆర్ టి ఈ బలవంతపు అడ్మిషన్లను నిరసిస్తూ ఈనెల మూడో తేదీన రాష్ట్రవ్యాప్త ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల బందుకు పిలుపునిచ్చినట్లు అపుస్మ రాష్ట్ర కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి తెలిపారు. కొంతమంది స్థానిక అధికారుల స్వేచ్ఛాయుత, ఏకపక్ష చర్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ అంతట ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ నిర్వహించబడుతుందన్నారు. సరైన ధ్రువీకరణ లేకుండా ఆర్టీఈ 12(1) సి అడ్మిషన్లు బలవంతం చేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం, గుర్తింపు రద్దు బెదిరింపులు, ధ్రువీకరణ లేని ఫిర్యాదుల ఆధారంగా పక్షపాత తనిఖీలు నిర్వహించడం వంటి వాటిని నిరసిస్తూ ఈ బంద్ చేపట్టడం జరిగిందన్నారు.

## ఆలుమూరులో యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య

### కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం రూరల్ పరిధిలో ఉన్న ఆలమూరు గ్రామంలో బండి నాగార్జున (31) తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు . స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.అతడు ఎందుకు చనిపోయాడు అన్న దానిపై పూర్తిస్థాయిలో విచారణ కొనసాగిస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలియజేశారు. బాడిని పోస్టుమార్టం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్టు రూరల్ సీఐ శేఖర్ తెలియజేశారు.

## గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు

కూడేరు మేజర్ న్యూస్ : కూ డేరు మండలం చోలసముద్రం గ్రామంలో సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామంలో ఎక్కడైనా వీధి లైట్ల సమస్య ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ఐఎన్‌టిఎస్ఓ సెలక్షన్స్‌లో శ్రీ చైతన్య బాలికల ప్రభంజనం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత నెలలో జరిగిన ఐఎన్‌టిఎస్ఓ మొదటి దశ పరీక్షలో శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది . జిటిఎస్ఓ విభాగంలో 27 మంది, ఎస్‌టిఎస్ఓ విభాగంలో45 మంది, ఏ టి ఎస్ ఓ విభాగంలో 35 మంది , ఈటిఎస్ఓ విభాగంలో 51 మంది, ఎం టి ఎస్ ఓ విభాగంలో 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తం అనంతపురం జోన్ లో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించిన విద్యాసంస్థగా శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ రికార్డ్ సృష్టించింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో శ్రీ చైతన్య ఏజీఎం సుబ్బారెడ్డి పాల్గొని ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ అమృతవల్లి, డీన్ సత్యనారాయణ, సి బ్యాచ్ ఇంచార్జ్, చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం లోలూరు గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు, ప్రజలు ప్రతి వారం నీటి తొట్టిలను,డ్రమ్ములను శుభ్రపరచి ఆరబెట్టి నీరు నిలువ ఉంచుకోవాలని తెలియజేశారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్,సీహెచ్ ఓ గంగాధర్, సూపర్ వైజర్ చంద్రశేఖర రెడ్డి,పంచాయతీ సెక్రటరీ అరుణ, సచివాలయ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు ఆంజనేయులు, విజయ్ , రమణయ్య,ఏఎన్ యం ప్రమీలమ్మ, పాల్గొన్నారు.

